

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

వైసీపీ ప్రభుత్వం 10 రూపాయలు ఇచ్చి 100 రూపాయలు దోచుకుంటుంది. జగన్మోహన్‌రెడ్డి తిన్నది మొత్తం కక్కిస్తాం. రాబోయే రోజుల్లో ఫ్రీడమ్ ఫ్రమ్ కరప్షన్ తీసుకుంటాం. ఒక విజన్ ద్వారా పని చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయి. దేశంలో ఫ్రీ ఫ్రం కరెప్షన్, ఫ్రీ ఫ్రం క్రైం అనేది సాక్షాత్కారం కావాలి. సంపద కొందరికే పరిమితం అవుతోంది. అందుకే పేదరికం లేని సమాజం కోసం ఒక విజన్ అవసరం. దానికోసమే విజన్ 2047కు రూపకల్పన చేశాను. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

చంద్రబాబుపై తాడేపల్లి ప్యాలెస్ కుట్ర: కళావెంకట్రావు 4

నచ్చినట్టు ఎన్నికలు జరిపిస్తామంటే చూస్తూ ఊరుకోం: అశోక్‌బాబు 4

1400 రోజులకు అమరావతి ఉద్యమం 9

### 17 ఏ పై సుప్రీంకోర్టులో ముగిసిన వాదనలు

# తీర్పు ఎప్పుడా అని సర్వత్రా ఉత్కంఠ

- చంద్రబాబుకు అనుకూలంగా బలమైన వాదనలు
- సీఐడీ వాదనలను సూటిగా, గట్టిగా తిప్పికొట్టిన హరీష్ సాల్వే
- మొదటి ఎఫ్ఐఆర్ లో చంద్రబాబు పేరు లేకపోవడంపై విస్తుపోయిన న్యాయమూర్తి
- 17ఏ తీర్పు చంద్రబాబుకు అనుకూలంగా వచ్చినా పలు ఐపీసీ కేసులు కొనసాగుతాయన్న సీఐడీ న్యాయవాది
- కాదు.. అన్ని కేసులు ఎగిరిపోతాయన్న సాల్వే
- ఫైబర్ గ్రిడ్ కేసులో ముందస్తు బెయిల్‌పై శుక్రవారం నాడు తీర్పు

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అవినీతి నిరోధక సవరణ చట్టం, 2018 లోని సెక్షన్ 17 ఏ కింద రక్షణ లభిస్తుందా అనే అంశంపై సుప్రీం కోర్టులో 5 రోజులుగా కొనసాగిన వాద, ప్రతివాదనలు నిన్న ముగిశాయి. ద్విసభ్య ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది.

17 ఏ విషయంలో చంద్రబాబుకు అనుకూలంగా తీర్పు వస్తే జగన్ ప్రభుత్వం రాజకీయ కక్షతో నమోదు చేసిన స్కిల్ డెవలప్ మెంట్ కేసుతోపాటు ఇతర కేసులన్నీ నిరర్ధకమవుతాయని న్యాయ నిపుణుల అభిప్రాయం. అందుకనే.. తీర్పు ఎప్పుడు వస్తుంది అనే విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

- మిగతా 2లో..



నన్ను కలవొద్దని చెప్పడానికి

# మీరెవరు?



- పోలీసుల నోటీసులపై భువనేశ్వరి ఫైర్
- పార్టీ శ్రేణుల సంఘీభావ యాత్రకు పోలీసుల ఆటంకాలు
- అధికారుల తీరును తప్పుబట్టిన చంద్రబాబు సతీమణి
- టీడీపీ కార్యకర్తలంతా తమ పిల్లలేనని.. తల్లిని కలవడానికి పిల్లలకు అనుమతి ఎందుకని ప్రశ్న

2

## చంద్రబాబు లీగల్ ములాఖత్‌లకు అధికారుల కోత

### ఇక రోజుకు ఒకసారే!

- ఇప్పటి వరకు చంద్రబాబుతో న్యాయవాదులకు రోజుకు రెండు ములాఖత్‌లు
- సాధారణ ఖైదీలకు ఇబ్బంది ఏర్పడుతోందంటూ కుదించిన జైలు అధికారులు
- ప్రభుత్వ కుట్రగా టీడీపీ ఆరోపణ

3



చంద్రబాబుకు లీగల్ ములాఖత్‌ల కుదింపు ప్రభుత్వ కుట్రే 3

రాష్ట్రంలో చీకటి పాలన! నోరెత్తితే నిర్బంధం.. అడుగేస్తే అరెస్ట్

ఉండవల్లి ముసుగు తొలగించారు
స్కిల్‌పై హైకోర్టులో వేసిన పిటిషన్ తాడేపల్లిలో తయారైనదేనన్న పట్టాభి 5

ఉప ముఖ్యమంత్రి స్థానంలో ఉండి
బుద్ధి, జ్ఞానం లేకుండా మతిలేని మాటలు
నారాయణస్వామిపై మండిపడ్డ రాజకుమారి 6

### స్వలింగ వివాహాలు చట్టబద్ధం కాదు..

# కానీ సానుభూతి ఉంది

### తుది తీర్పు వెల్లడించిన సుప్రీంకోర్టు



ఢిల్లీ: స్వలింగ సంపర్కుల వివాహాలకు చట్ట బద్ధత కల్పించే అంశంపై సుప్రీం కోర్టు మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. స్వలింగ సంపర్కుల వివాహాలపై భిన్నాభిప్రాయలున్నాయన్న సీజేఐ చంద్రచూడ్ వారి వివాహానికి చట్టబద్దత కల్పించలేమని స్పష్టం చేశారు. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ అంశంపై మంగళవారం తీర్పు వెలువరించింది. స్వలింగ సంపర్క వివాహానికి సమానత్వ హక్కులు ఇచ్చేందుకు నిరాకరించింది.వారిని దంపతులుగా గుర్తించలేమని పేర్కొంది. ఈ మేరకు ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం 3:2 మెజారిటీతో తుదితీర్పు ఇచ్చింది. అయితే వారు సహ జీవనంలో ఉండొచ్చని అత్యున్నత న్యాయంస్థానం పేర్కొంది.

- మిగతా 2లో..

చైతన్యరథం

## 17 ఏ పై సుప్రీంకోర్టులో ముగిసిన వాదనలు

# తీర్పు ఎప్పుడా అని సర్వత్రా ఉత్కంఠ

### 17 ఏ వేధింపుల నుండి రక్షణ కవచం

సెక్షన్ 17 ఏ కక్షపూరిత కేసుల నుండి రక్షణ కల్పించే ఒక కవచం వంటిదని చంద్రబాబు తరపు సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే గట్టిగా వాదించారు. ఈ సెక్షన్ జులై 2018లో అవినీతి నిరోధక చట్టం సవరణ ద్వారా వచ్చిందని, అంతకుముందు మరియు ఆ తరువాత నమోదయ్యే కేసులన్నింటికి అది వర్తిస్తుందని.. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబుకు ఈ మేరకు రక్షణ లభిస్తుందని ఆయన వివరించారు. ఈ అంశంలో సీఐడీ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలను అయన సూటిగా, గట్టిగా తిప్పికొట్టారు.

సెక్షన్ 17 ఏ కింద కేవలం అవినీతి నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసులకే కాకుండా అన్ని రకాల కేసులకు వర్తిస్తుందని.. దీని ప్రకారం విచారణ చేపట్టే ముందు సంబంధిత ఉన్నతాధికారుల నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని.. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరించిందని వివరించారు.

స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు రూపకల్పన, అమలులో పలువురు అధికారుల పాత్ర ఉన్నా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని.. అలా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వ్యవహరించిందో సాల్వే వివరించారు. అధికారులపై స్కిల్ కేసులో విచారణ చేపట్టాలనుకుంటే తప్పక గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి వస్తుందని.. అందుకు గవర్నర్ అనుమతించరు కనుకనే అధికారులను తప్పించారని సాల్వే అన్నారు.

ఎన్నికల తరుణంలో కక్షపూరిత కేసులతో ప్రత్యర్థులను వేధించటాన్ని నిరోధించటానికే సెక్షన్ 17 ఏ ని పొందుపరచారని.. అయితే రాజకీయ ప్రత్యర్థులపై కక్ష తీర్చుకోవటం నా హక్కు అని కొందరు ముఖ్యమంత్రులు భావిస్తే పరిణామాలు ఇలాగే ఉంటాయని సాల్వే కోర్టుకు తెలిపారు.

సెక్షన్ 17 ఏ జులై 2018 కి ముందు నుంచి కూడా వర్తిస్తుందని చెబుతూ హరీష్ సాల్వే పలు సుప్రీం కోర్టు తీర్పులను ఉదహరించారు. రతన్ లాల్ కేసులో.. 17 ఏ వర్తింపు విషయంలో సందిగ్ధత ఉంటే నిందితుని యొక్క స్వేచ్ఛను రక్షించే విధంగా దానిని అన్వయించాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసిందని ఆయన తెలిపారు. అలాగే ఆర్ ఆర్ కిశోర్ కేసులో సెక్షన్ 17 ఏ కేవలం అవినీతి నిరోధక కేసులకే కాకుండా అన్ని రకాల కేసులకు వర్తిస్తుందని ఇచ్చిన సుప్రీం కోర్టు తీర్పును ఉటంకిస్తూ ఈ విషయంలో రోహత్గీ చేసిన వాదనను తిప్పికొట్టారు. సీఐడీ న్యాయవాది రోహత్గీ నిన్న ఒక కొత్త కోణం నుంచి వాదిస్తూ.. 17 ఏ వర్తింపు విషయంలో చంద్రబాబుకు అనుకూలంగా తీర్పు వచ్చినా ఎఫ్ఐఆర్ లో వివిధ ఐపీసీ సెక్షన్ల కింద నమోదైన కేసుల్లో విచారణ కొనసాగవచ్చని వాదించారు.



ఏ శ్రీనివాసరెడ్డి కేసులో సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం సెక్షన్ 17ఏ కింద ఉన్నత అధికారుల అనుమతి తీసుకోవటం తప్పనిసరి అని స్పష్టం చేసిందని.. ఈ అంశంపై ఒకసారి చేసిన వాదనను 6 సార్లు చెప్పినా నిలబడదని సాల్వే చురక వేశారు.

సెక్షన్ 17 ఏ నేర విచారణ పద్ధతికి సంబంధించినది మాత్రమే కాకుండా నిందితునికి కొన్ని అదనపు ప్రయోజనాలు కలిగించే విస్తృత పరిధిగల వ్యవస్థ కనుక ఇది 2018 తర్వాత చేపట్టే కేసులకే అన్వయిస్తుందని సీఐడీ న్యాయవాది రోహత్గీ వాదించగా.. చంద్రబాబు న్యాయవాది సాల్వే గట్టిగా ప్రతిఘటించారు. ప్రాస్పెక్టివ్ వర్తింపు (2018 తర్వాత అన్వయింపు) కు సంబంధించి తాము లేవనెత్తిన ఏ అంశానికి రోహత్గీ సరైన స్పందన ఇవ్వలేదని.. ఎందుకంటే అయన దగ్గర దానికి సమాధానం లేదని సాల్వే అన్నారు.

17 ఏ అమాయకులకు వర్తించదు, తప్పు చేసిన వారికి మాత్రమే వర్తిస్తుందన్నట్లుగా సీఐడీ న్యాయవాది వాదిస్తున్నారని సాల్వే ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. చంద్రబాబుపై మోపబడిన నేరం ఆయన అధికార విధులకు సంబంధించిందా కాదా అన్న విషయం ఏసీబీ కోర్టులో మాత్రమే తేల్చుకోవాలంటూ రోహత్గీ చేసిన వాదనలు విడ్డూరంగా ఉన్నాయని, విచారణ అనంతరం నిర్దోషిగా తేలితే ఇక గవర్నర్ చేసేది ఏముంటుందని, అంతకాలం తప్పు చేయనివారిని ఎలా వేధిస్తారని సాల్వే ప్రశ్నించారు.

### ఎఫ్ఐఆర్ లో చంద్రబాబు పేరే లేదా అంటూ విస్తుపోయిన న్యాయమూర్తి

తమ వాదనలలో భాగంగా.. ప్రస్తుతం మనం ఒక వ్యక్తి (చంద్రబాబు)ని కాకుండా కేవలం ఎఫ్ఐఆర్ ని మాత్రమే చూడాలని రోహత్గీ వాదించగా.. అయితే ఎఫ్ఐఆర్ లో అసలు చంద్రబాబు పేరే లేదని హరీష్ సాల్వే తెలిపారు. ఔనా.. ఇప్పటిదాక ఎఫ్ఐఆర్ లో చంద్రబాబు పేరు ఉందనుకుంటున్నాము అంటూ న్యాయమూర్తి జస్టిస్ బేలా ఎం. త్రివేది వ్యాఖ్యానించగా.. ఔను ఆయన పేరు ఎఫ్ఐఆర్ లో లేదంటూ మరో సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా ధర్మాసనానికి తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదైన రెండు సంవత్సరాల తరువాత చంద్రబాబును 37వ నిందితునిగా చేర్చారని ఆయన వివరించారు.

### అరగంట చాలని గంటన్నర వాదించిన సీఐడీ న్యాయవాది

సుప్రీం కోర్టులో గత శుక్రవారంనాడు విచారణ సందర్భంగా కోర్టు సమయం ముగుస్తున్న వేళలో మరో అరగంటపాటు తమ వాదనను వినిపిస్తానన్న సీఐడీ న్యాయవాది ముకుల్ రోహత్గీ ఈరోజు ఇంతకు ముందు చెప్పిందే చెబుతూ సుమారు గంటన్నర సేపు వాదించారు. ఒకదశలో హరీష్ సాల్వే ఇది పద్ధతి కాదంటూ అభ్యంతరం తెలిపారు. తమ వాదనలో బలం లేనప్పుడు, విచారణను పొడిగిస్తూ జైల్లో ఉన్నవారిని ఏదో విధంగా ఎక్కువ కాలం ఇబ్బంది పెట్టటానికి న్యాయస్థానాల్లో న్యాయవాదులు అనుసరించే ప్రక్రియ ఇదని కొందరు న్యాయ నిపుణులు తెలిపారు.

### చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ కోరిన సాల్వే

17 ఏ అంశంలో చంద్రబాబుకు అనుకూలంగా తీర్పు వచ్చినా ఇతర పలు ఐపీసీ కేసులు అయనకు వ్యతిరేకంగా కొనసాగుతాయని సీఐడీ న్యాయవాది చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో.. వాదనలు ముగింపు సమయంలో 73 ఏళ్ల వయసున్న చంద్రబాబు దాదాపు 40 రోజులుగా జైల్లో ఉన్నారని.. ఆయన వయసు, ఆరోగ్యం దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని సాల్వే ధర్మాసనాన్ని కోరారు. దీనిపై సీఐడీ తరపు మరో న్యాయవాది అయిన నిరంజన్ రెడ్డి అభ్యంతరం తెలిపారు.

### సుప్రీం తీర్పు ఎప్పుడు రావొచ్చు?

దసరా పండగ సందర్భంగా ఈ శనివారం నుంచి ఈనెల 31వ తేదీ వరకు సుప్రీంకోర్టుకు సెలవుదినాలు. ధర్మాసనం ఈ శుక్రవారంలోగా తీర్పు ఇస్తుందా? లేక సెలవుల అనంతరం వెల్లడిస్తుందా అన్న చర్చ నడుస్తోంది. 17ఏ వర్తింపుపై శుక్రవారంలోగా తీర్పు ఇవ్వకుండా.. హరీష్ సాల్వే నిన్న కోరిన మేరకు చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ ఇచ్చి తుదితీర్పును సెలవుల అనంతరం వెల్లడిస్తుందా అన్న ప్రశ్నపై చర్చ జరుగుతోంది. ఈ ఉత్కంఠ వీడడానికి మరికొన్ని రోజులు వేచి ఉండాల్సిందే.

### ఫైబర్ గ్రిడ్ కేసులో ముందస్తు బెయిల్ పై శుక్రవారం విచారణ

ఫైబర్ గ్రిడ్ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్ పై నిన్న సుప్రీం కోర్టు ధర్మాసనం ముందు క్లుప్తంగా విచారణ జరిగింది. సమయాభావం వలన ఈ పిటిషన్ ను శుక్రవారంనాడు విచారిస్తామని, అప్పటి దాక చంద్రబాబును అరెస్టు చేయరాదని ధర్మాసనం తెలిపింది.

# నన్ను కలవొద్దని చెప్పడానికి మీరెవరు?

## పోలీసుల నోటీసులపై భువనేశ్వరి ఫైర్

రాజమహేంద్రవరం: తెలుగు దేశం పార్టీ కార్యకర్తలంతా తమ పిల్లలేనని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. బాధలో ఉన్న తల్లిని కలిసేందుకు వచ్చే వారిని పోలీసులు అడ్డుకుంటున్నారని, బెదిరింపులకు గురిచేస్తున్నారని అమె మండిపడ్డారు. పార్టీ శ్రేణులు చేపట్టిన సంఘీభావ యాత్రలో తప్పేముందని ప్రశ్నించారు. తనను కలవడానికి వీల్లేదని చెప్పడానికి మీకేం హక్కు ఉందంటూ పోలీసు అధికారులను నిలదీశారు. తనను కలిసి మనోధైర్యం కల్పించేందుకు బయలుదేరిన వారికి పోలీసులు నోటీసులు జారీ చేస్తూ బెదిరించడాన్ని తీవ్రంగా ఖండించారు. టీడీపీ అధినేత చంద్రబాబును ప్రభుత్వం అక్రమంగా జైలులో పెట్టింది.. నిజాయతీగా పోరాడుతున్న నేతను ఇబ్బందులకు గురిచేస్తుంటే పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా నిరసన వ్యక్తం చేస్తారని భువనేశ్వరి చెప్పారు. ఈ క్రమంలో నిజాయతీ వైపు నిలబడ్డ వారికి అండగా నిలిచేందుకు ప్రయత్నిస్తారని వివరించారు. ఇందులో భాగంగానే పార్టీ శ్రేణులు తనను కలిసేందుకు యాత్ర చేపడితే అడ్డుకోవడమేంటని, తనను కలవొద్దని చెప్పే హక్కు పోలీసులకు ఎక్కడిదని నారా భువనేశ్వరి నిలదీశారు.



పోలీసు నోటీసు

Sub-Inspector of Police.

Ghantasala P.S., Dt.16.10.2023

# రాష్ట్రంలో చీకటి పాలన!

## నోరెత్తితే నిర్బంధం.. అడుగేస్తే అరెస్ట్

అమరావతి చైతన్యరథం: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు తరువాత రాష్ట్రంలో ఎన్నో నిర్బంధాలు, ఆంక్షలు కొన సాగుతున్నాయి. 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ దీర్ఘ కాలంగా అమల్లో ఉన్నాయి. వీటి పేరు చెప్పి టీడీపీ నేతలను కాలు బయట పెట్టనీయటం లేదు. ఇల్లుదాటి కాలు బయట పెట్టినా, గుడికి వెళ్లి పూజలు చేసినా అరెస్ట్‌లు చేస్తున్నారు. శాంతి యుత నిరసనలు చేసే అవకాశం కూడా లేకుండా కఠిన నిర్బంధం అమలు చేస్తున్నారు. అధినేత అరెస్టుకు వ్యతిరేకంగా టీడీపీ ఇచ్చే నిరసన కార్యక్రమాల మీద, బాబుకి మద్దతుగా నిర్వహించే ర్యాలీల మీద ప్రభుత్వ ఇప్పటికే ఉక్కుపాదం మోపుతోందంటూ ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతున్నాయి. తెలంగాణకు సంబంధించిన ఐటీ ఉద్యోగులు బాబుకు మద్దతుగా ఛలో రాజమహేంద్రవరం కార్య క్రమానికి పిలుపు నివ్వడంతో రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో ఏపీ పోలీసులు అనుసరించిన వైఖరి సర్వత్రా విమర్శలకు దారితీసింది. ఏపీ కి రావాలంటే మాకు వీసా,పాసుపోర్టు అవసరమా అంటూ ఐటీ ఉద్యోగులు వైసీపీ ప్రభుత్వాన్ని, ఏపీ పోలీస్ వ్యవస్థను ప్రశ్నించేస్థాయికి ప్రభుత్వ నిర్బంధం చేరుకుంది. భువనేశ్వరికి మద్దతుగా సంఘీభావం తెలపడానికి రాజమహేంద్రవరం ఎవ్వరూ రావద్దు అంటూ టీడీపీ మద్దతు దారులకు పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. నోటీసులను ఉల్లంఘించి ఎవరైనా భువనేశ్వరిని కలిస్తే కఠిన చర్యలు ఉంటాయంటూ ఆ నోటీసులో పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుతో పక్క రాష్ట్రాల వారు ఏపీకి రావాలంటే ఆంక్షలు పెట్టిన ప్రభుత్వం ఇప్పుడు తాజాగా ఈ రాష్ట్రంలో ఉన్న వారు కూడా పక్క జిల్లాకు వెళ్లాలంటే ప్రభుత్వ అనుమతి, పోలీస్ శాఖ పర్మిషన్ తప్పనిసరి అంటున్నారు. ఇలా ప్రతిపక్ష పార్టీల కార్యక్రమాలకు అనుమతులు, ఆంక్షలు అంటూ ప్రభుత్వాలు ముందుకెళ్తే ఇక రానున్న రోజులలో ఈ నోటీసులు అందుకునే వారి జాబితాలో సామాన్యులు కూడా చేరతారేమో మరి!

# స్వలింగ వివాహాలు చట్టబద్ధం కాదు.. కానీ సానుభూతి ఉంది

## తుది తీర్పు వెల్లడించిన సుప్రీంకోర్టు

*(మొదటి పేజీ తరువాయి)*

అలాగే ఈ కేసుపై పార్లమెంటే తుది నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. అయితే అది న్యాయ సమీక్షకు లోబడి ఉండాలని తీర్పులో సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. స్వలింగ సంపర్క జంటలపై ఎలాంటి వివక్ష చూపించ కూడదన్న న్యాయస్థానం.. వారి హక్కులను కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. లైంగిక ధోరణి కారణంగా వారు బంధంలోకి వెళ్లే హక్కులను నియంత్రించకూడదని కోర్టు స్పష్టం చేసింది. అలాగే వివాహేతర జంటలతోపాటు స్వలింగ సంపర్క జంటలు కూడా బిడ్డలను దత్తత తీసుకోవచ్చని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ తెలిపారు. భిన్న లింగాల జంటలే మంచి తల్లిదండ్రులుగా ఉంటారని చట్టం భావించట్లేదని అన్నారు. అలా చేయడం వివక్షతో సమానమని తెలిపారు.దత్తత తీసుకోవడానికి సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ మార్గదర్శకాలను ప్రస్తావిస్తూ.. జువెనైల్ జస్టిస్ చట్టం అవివాహిత జంటలను దత్తత తీసుకోకుండా నిరోధించలేదని పేర్కొన్నారు. వివాహమైన భిన్న లింగ జంటలు మాత్రమే బిడ్డకు స్థిరత్వాన్ని అందించగలదని రుజువు చేయడానికి ఎటువంటి ఆధారాలు లేవని పేర్కొంది.

### చంద్రబాబు లీగల్ ములాఖత్‌లకు

# అధికారుల కోత

## ఇక రోజుకు ఒకసారే!

- ఇప్పటి వరకు చంద్రబాబుతో న్యాయవాదులకు రోజుకు రెండు ములాఖత్‌లు
- సాధారణ ఖైదీలకు ఇబ్బంది ఏర్పడుతోందంటూ కుదించిన జైలు అధికారులు
- ప్రభుత్వ కుట్రగా టీడీపీ ఆరోపణ

రాజమహేంద్రవరం: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టై రాజమహేంద్రవరం జైల్లో ఉన్న చంద్రబాబుతో ఆయన న్యాయవాదుల బృందం ములాఖత్‌లను అధికారులు కుదించారు. లీగల్ ములాఖత్‌లు ఇప్పటి వరకు రోజుకు రెండు ఉండగా, దీనిని ఒకటికి కుదించారు. అంటే ఇప్పటివరకు చంద్రబాబు న్యాయవాదులు రోజుకు రెండుసార్లు జైల్లో ఆయనను కలిసేవారు. కానీ ఇప్పుడు ఒకేసారి కలవాల్సి ఉంటుంది.

చంద్రబాబు ప్రస్తుతం స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టై జైల్లో ఉన్నారు. ఫైబర్ నెట్ కేసు, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు, అంగళ్ల కేసులలోను చంద్రబాబు పేరు ఉంది. ఈ కేసులపై కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేసే నిమిత్తం చంద్రబాబుతో మాట్లాడేందుకు న్యాయవాదుల బృందం రోజుకు రెండుసార్లు చంద్రబాబుతో భేటీ అవుతోంది. కానీ ఇప్పుడు భద్రతా కారణాలతో ఒకేసారి కలిసేందుకు అవకాశం ఇస్తున్నారు.

చంద్రబాబు ములాఖత్ ల వల్ల సాధారణ ఖైదీలకు జైలులో ఇబ్బందులు అంటూ అధికారులు వింత సాకులు చెపుతున్నారు. పరిపాలనా కారణాలతో ఇకపై రెండో ములాఖత్ రద్దు చేసినట్లు జైలు అధికారులు లిఖిత పూర్వకంగా తెలిపారు. ఖైదీల రాకపోకలకు చంద్రబాబు ములాఖత్‌ల వల్ల ఇబ్బంది అంటూ చెప్పడం పై టీడీపీ మండిపడుతోంది. చంద్రబాబుపై కేసుల మీద కేసులు పెడుతూ లీగల్ ములాఖత్ లను కూడా కుదించడం కుట్రే అని భావిస్తోంది.

ఐదు వారాలుగా లేని భద్రతా ఇబ్బంది...ఇప్పుడే ఎందుకు వచ్చింది అంటూ ప్రభుత్వం చెపుతున్న కారణాలపై టీడీపీ నేతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తనపై అక్రమ కేసుల విషయంలో ఏసీబీ, హైకోర్టు, సుప్రీంకోర్టులో చంద్రబాబు పోరాడుతున్న తరుణంలో లీగల్ ములాఖత్‌లు తగ్గించడంపై పార్టీ నేతలు, కుటుంబసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో న్యాయవాదులతో సంప్రదింపులు అత్యంత కీలకం అంటున్నారు. చంద్రబాబు న్యాయ పోరాటంలో జాప్యం జరిగేలా ప్రభుత్వం ఈ తరహా కుట్రలు పన్నుతోందని మండిపడుతున్నారు.

## స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్‌పై విచారణ రేపటికి వాయిదా

అమరావతి: స్కిల్ డెవలప్ మెంట్ కేసులో బెయిల్ కోసం చంద్రబాబు దాఖలు చేసిన పిటీషన్ పై విచారణ మరోమారు వాయిదా పడింది. ఏసీబీ కోర్టు తన బెయిల్ పిటీషన్ ను డిస్మిస్ చేయడంతో చంద్రబాబు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.

ఈ పిటీషన్ పై మంగళవారం ఉదయం హైకోర్టు విచారణ చేపట్టింది. ఆపై కేసు విచారణను ఈ నెల 19 (గురువారం) కి వాయిదా వేస్తున్నట్లు జడ్జి వెల్లడించారు.




## చంద్రబాబుకు లీగల్ ములాఖత్‌ల కుదింపు ప్రభుత్వ కుట్ర

### రెండుసార్లు అవకాశం ఇవ్వాలని జైళ్ల శాఖ డీఐజీకి టీడీపీ నేతల వినతి



రాజమహేంద్రవరం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి ఇచ్చే లీగల్ ములాఖత్‌లను కుదించడంపై టీడీపీ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చంద్రబాబు తన కేసుల్లో సరైన విధంగా న్యాయపోరాటం చేయకుండా అడ్డుకునే కుట్రలో భాగంగానే ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తెచ్చి లీగల్ ములాఖత్‌లపై ఆంక్షలు పెట్టిందని పార్టీ నేతలు ఆరోపించారు. 39 రోజులుగా జైల్లో ఉన్న చంద్రబాబును రోజూ రెండుసార్లు ఆయన అడ్వకేట్లు కలుస్తున్నారు. అయితే సోమవారం నుంచి రోజుకు ఒక్క సారి మాత్రమే ములాఖత్ ఉంటుందని అధికారులు చెప్పారు. చంద్రబాబుపై కేసుల మీద కేసులు పెడుతున్నారని.... వీటిపై పోరాటం కోసం ఆయన నిత్యం న్యాయవాదులతో సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని నేతలు చెప్పారు.

అయితే ప్రభుత్వం లీగల్ ములాఖత్‌లను తగ్గించడం ద్వారా న్యాయపోరాటంలో చంద్రబాబు ముందుకు వెళ్లకుండా చూడాలన్న కుట్ర చేసిందని నేతలు ఆరోపించారు. లీగల్ ములాఖత్‌ల విషయంలో ఆంక్షలు తొలగించి... రోజుకు రెండు సార్లు ములాఖత్ కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన టీడీపీ ముఖ్యనేతలు, ఇంచార్జ్‌లు మంగళవారం జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం ఇచ్చారు. చంద్రబాబు భద్రత, కుటుంబ సభ్యులకు కూడా మెడికల్ నివేదిక ఇవ్వకపోవడం వంటి అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని డీఐజీని కోరారు. పార్టీ నేతలు నిమ్మకాయల చినరాజప్ప, జవహర్, బుచ్చయ్య చౌదరి, జ్యోతుల నెహ్రూ, జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బూరుగుపల్లి శేషారావు, ఎస్వీఎస్ఎన్ వర్మ, బొడ్డు వెంకట రమణ చౌదరి, మద్దిపాటి వెంకట రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ వెంటనే నిర్వహించాలి

- ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు డిమాండ్
- ప్రభుత్వ ఉదాసీనతపై మండిపాటు



శ్రీకాకుళం: రాష్ట్రంలో ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ నిర్వహణపై ప్రభుత్వ ఉదాసీన వైఖరిని ఎంపీ కింజరాపు రామ్మోహన్ తప్పుబట్టారు. వేలాది విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించిన అంశంపై మీనమేషాలు లెక్కించడం సరికాదని హితవు పలికారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ఇందులో... ఇంజినీరింగ్ ప్రవేశాలకు సంబంధించి రాష్ట్రం నుంచి ఏటా లక్షలాది మంది ఎంసెట్ రాస్తుంటారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం 3 విడతల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తుండగా.. ఈ ఏడాది అర్ధాంతరంగా 2 కౌన్సెలింగ్ లకే పరిమితం చేయడం బాధాకరమన్నారు. తమకు నచ్చిన కళాశాలలో సీటు, ఎంచుకున్న కోర్సు రాలేదని.. చాలా మంది 2, 3 కౌన్సెలింగ్ లకు వరకు వెళ్తుంటారని తెలిపారు. కానీ.. విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లుతూ.. 3వ కౌన్సెలింగ్ రద్దు చేసి, స్పాట్ అడ్మిషన్లకు మాత్రమే అనుమతిస్తామని చెప్పడం సరికాదన్నారు. ఇది కేవలం కళాశాలల యాజమాన్యాలకు ప్రయోజనం చేకూర్చేది మినహా.. విద్యార్థులకు కాదని మండిపడ్డారు. దీనిపై విద్యాశాఖ మంత్రి, ఉన్నత విద్యామండలి కమిషన్ చైర్మన్ సైతం 3వ విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తామని హామీ ఇచ్చి, తరువాత తప్పడంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు. దీంతో ఎంతోమంది విద్యార్థులు మనస్తాపం చెంది, ఆత్మహత్యకు ప్రయత్నించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు.. తొందరపాటు నిర్ణయాలు, ఆ ధైర్యం వద్దని, సోదరుడిలా అండగా ఉన్నానని భరోసా ఇచ్చారు. సీఎం వైఎస్ జగన్ ఇప్పటికైనా స్పందించి, వెంటనే ఎంసెట్ 3వ కౌన్సెలింగ్ తేదీలు ప్రకటించి, విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చాలని రామ్మోహన్ నాయుడు డిమాండ్ చేశారు.

## ఏపీ హైకోర్టుని ఆశ్రయించిన కొల్లు రవీంద్ర సతీమణి

అమరావతి: మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కొల్లు రవీంద్ర సతీమణి నీలిమ ఏపీ హైకోర్టులో పిటిషన్ వేశారు. తన భర్తను సోమవారం ఉదయం అదుపులోకి తీసుకొని రాత్రి 11.30 గంటలకి పోలీసులు ఇంటి వద్ద వదిలి వెళ్లారని నీలిమ పిటిషన్‌లో పేర్కొన్నారు. అకారణంగా తన భర్తని నిర్బంధించి రోజంతా పలు పోలీస్ స్టేషన్లకు తిప్పారని తెలిపారు. సహేతుకమైన కారణాలు లేకుండా నిర్బంధించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా తన భర్త కార్యకలాపాలు సజావుగా నిర్వహించుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు. హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డీజీపీ, కృష్ణా ఎస్పీ, బందర్ డీఎస్పీ, అక్కడి సీఐలను ప్రతివాదులుగా నీలిమ పేర్కొన్నారు.






చైతన్యరథం

## మానసికంగా, భౌతికంగా దెబ్బతీయాలని..

# చంద్రబాబుపై తాడేపల్లి ప్యాలెస్ కుట్ర: కళావెంకట్రావు

- టీడీపీ అధినేత ఆరోగ్య సమాచారాన్ని ప్రభుత్వం తక్షణమే బహిర్గతం చేయాలని డిమాండ్
- చంద్రబాబుకి వైద్యపరీక్షలు చేసిన వెంటనే, వాటికి సంబంధించిన నివేదికలు జైలు అధికారులు ఎందుకు బయటపెట్టలేదు?
- జగన్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే చంద్రబాబు ఆరోగ్య సమస్యల్ని జైలు సిబ్బంది తొక్కిపెడుతున్నారు
- చంద్రబాబు ఆరోగ్య సమాచారం కోసం ఆయన కుటుంబం కోర్టుల్ని ఆశ్రయించాలా?
- జగన్మోహన్ రెడ్డి పాకిస్థాన్లో కూడా లేని ఆంక్షలు ఏపీలో అమలు చేస్తున్నాడు
- ముఖ్యమంత్రి, ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా ప్రజలు భువనేశ్వరిని కలవడం.. ఆమె వారితో మాట్లాడటం ఖాయం
- చంద్రబాబుకి తక్షణమే ఆయన వ్యక్తిగత వైద్యులతో వైద్యసేవలు అందించాలి
- మాజీ ముఖ్యమంత్రికి కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు ప్రభుత్వమే అందించాలి



అమరావతి: చంద్రబాబు ఆత్మవిశ్వాసం, మనోస్థైర్యం దెబ్బతీయాలన్న కుట్రలో భాగంగానే జగన్మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్రప్రభుత్వం వ్యవహరిస్తున్నాయని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు విమర్శించారు. 40 రోజులుగా టీడీపీ అధినేతను జైల్లో పెట్టిన ముఖ్యమంత్రి, వైసీపీ ప్రభుత్వం, కావాలనే ఆయన ఆరోగ్య సమాచారం బయటకు తెలియనీయకుండా వైద్యుల్ని, జైలు అధికారుల్ని కట్టడి చేస్తోందన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబుని మానసికంగా, భౌతికంగా దెబ్బతీయాలన్న కుట్రలు తాడేపల్లి ప్యాలెస్ నుంచే జరుగుతున్నాయని దుయ్యబట్టారు.

చంద్రబాబుకి జైల్లో ఈ నెల 14వ తేదీన వైద్య పరీక్షలు నిర్వహిస్తే, నేటికీ ఆ పరీక్షల వివరాలు ఎందుకు బయటపెట్టలేదు? చర్మసంబంధిత సమస్యతో బాధపడుతున్న వ్యక్తికి వైద్యపరీక్షలు నిర్వహిస్తే, వాటికి సంబంధించిన రిపోర్టులు బయటపెట్టకపోవడాన్ని కుట్ర అనక ఏమనాలి? సొంత బాబాయ్‌ను తన రాజకీయ ప్రయోజనాల కోసం చంపించిన వ్యక్తి, చంద్రబాబులాంటి గొప్ప నాయకుడి విషయంలో కుట్రలు చేయకుండా ఉంటాడా? ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని కుట్రలకు రూపకల్పన చేస్తుంటే, సకల శాఖల మంత్రి సజ్జల వాటిని అమలుచేయడంపై దృష్టి పెడుతున్నాడు. వారిద్దరి మాటలు చేతలు చూస్తుంటే, వారు పూర్తిగా తాము ఉన్న స్థానాలు, వాటి తాలూకా బాధ్యతల్ని పూర్తిగా విస్మరించారని అర్థమవుతోంది. తమ కుట్రలకోసం రాజ్యాంగ వ్యవస్థలనే వినియోగించుకునే స్థాయికి వారు దిగజారారని కళావెంకట్రావు తప్పుబట్టారు.

### చంద్రబాబు ఆరోగ్య సమాచారం ఎందుకు బయటపెట్టలేదు?

చంద్రబాబు ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన నివేదికలు బయటపెట్టాలని ఆయన కుటుంబసభ్యులు కోర్టుల్ని ఆశ్రయించారు. వైద్య నివేదకలు బయటపెట్టకుండా కుట్రలు ఎందుకు చేస్తున్నారు? జైలు అధికారులు తాడేపల్లి ఆదేశాల ప్రకారమే.. చెప్పాలనుకున్న విషయాలు మాత్రమే బయటకు చెబుతున్నారు. చంద్రబాబు ఆరోగ్యం బాగుంటే, ఆయన్ని పరీక్షించిన వెంటనే ఆ పరీక్షల ఫలితాలు, వాటికి సంబంధించిన వైద్యనివేదికలు ఎందుకు బయటపెట్టలేదు? మాజీ ముఖ్యమంత్రి విషయంలోనే ఇలా వ్యవహరిస్తే, ఇక సామాన్యుల విషయంలో ఈ ప్రభుత్వం ఎంత దారుణంగా వ్యవహరిస్తుందో చెప్పాల్సిన పనిలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే చంద్రబాబు ఆరోగ్యానికి సంబంధించిన నివే దికల్ని బయటపెట్టాలని టీడీపీ తరుపున కళావెంకట్రావు డిమాండ్ చేశారు.

### ముఖ్యమంత్రి ఎన్ని ఆంక్షలు పెట్టినా.. ప్రజలు భువనేశ్వరిని కలవడం ఖాయం

భువనేశ్వరిని కలవడానికి వెళ్లే వారిపై ప్రభుత్వం ఆంక్షలు ఎందుకు పెడుతోంది? ఆమెకు మద్దతుగా ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి తట్టుకోలేకే, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారా? భువనేశ్వరిని కలవడానికి మాజీమంత్రి కొల్లు రవీంద్ర సారథ్యంలో బీసీలు బయలుదేరితే, ఆయన్ని అక్రమంగా నిర్బంధిస్తారా? జగన్మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి కావడం వల్లే ఇలాంటి అర్థంపర్థంలేని ఆంక్షలు రాష్ట్రంలో అమలుచేస్తున్నారు.

జగన్ సభలకు అంగన్ వాడీలను, డ్వాక్రా మహిళల్ని, ఇతరుల్ని బలవంతంగా తరలించినా, బీర్లు.. బిర్యానీలు అందించినా వారు ఎవరూ సభ ముగిసేవరకు నిలబడటం లేదు. ముఖ్యమంత్రి ప్రసంగం ప్రారంభంకాగానే బారికేడ్లు దూకి మరీ పారిపోతున్నారు. ప్రజలు తనను పట్టించుకోకుండా, చంద్రబాబుపై.. ఆయన కుటుంసభ్యులపై ఆదరణ చూపించటాన్ని, వారి గురించి ఆలోచించడాన్ని ముఖ్యమంత్రి జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే టీడీపీ నేతలతో పాటు, భువనేశ్వరికి మద్దతు తెలపడానికి వెళ్లే ప్రజల్ని కూడా నిర్బంధిస్తున్నారు. ముఖ్యమంత్రి, పోలీస్ శాఖ తీరుచూశాక ఆంధ్రప్రదేశ్ లో ఉన్నామా.. లేక పాకిస్థాన్‌లో ఉన్నామా అనే సందేహం కలుగుతోంది. ముఖ్యమంత్రి ఆంక్షలకు భయపడేవారు ఎవరూ లేరు. ఇప్పటికైనా జగన్మోహన్‌రెడ్డి ప్రజా స్పందన విషయంలో రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తే మంచిది. భువనేశ్వరిని కలవడానికి ప్రజలు వెళ్లడం ఖాయం.. ఆమె వారితో మాట్లాడటం తథ్యం. జగన్ నోరు మంచిదైతే కదా.. ఆయన మంత్రులు, సకల శాఖల మంత్రి సజ్జల నోటిమాట సక్రమంగా ఉండటానికి. ముఖ్యమంత్రి, మంత్రులు, వైసీపీ నేతలు అందరికీ ప్రజలపై ఒక చులకన భావం ఉంది. చంద్రబాబునాయుడి లాంటి నాయకుడిని ఉద్దేశించి సిగ్గులేకుండా మాట్లాడే వారంతా ఆత్మపరిశీలన చేసుకోవాలని కళా వెంకట్రావు హితవుపలికారు.

### వైద్యులు చెప్పిన అంశాలను జైలు అధికారులు ఎందుకు పెడచెవిన పెట్టారు?

న్యాయస్థానం ఆదేశించే వరకు చంద్రబాబుకి జైలు అధికారులు ఎందుకు ఏసీ సౌకర్యం కల్పించలేదు? చంద్రబాబుని పరీక్షించిన వైద్యులు చెప్పిన అంశాలను కోర్టు కలగచేసుకునేవరకు జైలు అధికారులు ఎందుకు బేఖాతరు చేశారు? చంద్రబాబు ఇప్పటికే 5 కిలోల బరువుతగ్గారని చెబుతున్నారు. దానిపై వైద్యులు ఏం చెప్పారు.. జైలు అధికారులు ఆ సమాచారం ఎందుకు దాచారు? ఇలాంటి అనేక ప్రశ్నలకు ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలి. చంద్రబాబు విషయంలో వ్యవహరిస్తున్న తీరు చూశాకే ఈ ముఖ్యమంత్రి, ప్రభుత్వం, ఆయనపై కుట్రలు చేస్తున్నాయని అర్థమైంది. అధికారం చేతిలో ఉందని రాజకీయ కుట్రలకు పాల్పడితే ప్రజలే ఈ ప్రభుత్వానికి తగినవిధంగా బుద్ధిచెబుతారని కళావెంకట్రావు హెచ్చరించారు.

### చంద్రబాబు అందరి ఖైదీల్లాంటి వాడే అని జైళ్లశాఖ డీఐజీ ఎలా అంటాడు?

చంద్రబాబు ఆరోగ్యంపై, జైల్లో ఆయనకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడాన్ని సమర్థించుకుంటూ సజ్జల రామకృష్ణారెడ్డి అవహేళనగా మాట్లాడటాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం. చంద్రబాబుని ఇతర ఖైదీల్లానే చూస్తామని జైళ్ల శాఖ డీఐజీ ఎలా చెబుతారు? స్వయంగా న్యాయమూర్తే చంద్రబాబు దోషి కాదని, ఆయన కేవలం రిమాండ్‌లో మాత్రమే ఉన్నారంటే, డీఐజీ నోటికొచ్చినట్టు ఎలా మాట్లాడతాడు? 40 రోజులుగా జైల్లో ఉన్న చంద్రబాబునాయుడి ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన నివేదికలు వెంటనే బయటపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. చంద్రబాబు వ్యక్తిగత వైద్యులతో ఆయనకు వైద్యసేవలు అందించాలని, ఆయన్ని తక్షణమే ప్రముఖ కార్పొరేట్ వైద్యశాలకు తరలించి, అక్కడ మెరుగైన వైద్యసేవలు అందించాలని కళావెంకట్రావు డిమాండ్ చేశారు.

## ఇష్టానుసారం పోలింగ్ బూత్‌లు మార్చేసి..

# నచ్చినట్టు ఎన్నికలు జరిపిస్తామంటే చూస్తూ ఊరుకోం: అశోక్‌బాబు

- గురజాల నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు ఏకపక్షంగా పోలింగ్ బూత్‌లు మార్చేశారు
- ఈ సమస్యను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి దృష్టికి తీసుకెళ్లాం
- కొత్త ఓటర్ల జాబితా వచ్చాక సమస్య పరిష్కరిస్తామని చెప్పారు.



అమరావతి: పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌ల మార్పుపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేశామని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు తెలిపారు. ఆ నియోజకవర్గం లో ఫ్యాక్షన్ ప్రభావం అధికమని, ఇప్పటికే ఆ ప్రాంతం లో ఫ్యాక్షన్ ప్రభావంతో ఊళ్లకు ఊళ్లే ఖాళీ అయ్యా యని, అలాంటి నియోజకవర్గంలో ఇష్టానుసారం పోలింగ్ బూత్ లు మారిస్తే, ఎన్నికల వేళ పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని విమర్శిం చారు. టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్‌రెడ్డితో కలిసి మంగళవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసిన అనంతరం అశోక్‌బాబు అక్కడే మీడియాతో మాట్లాడుతూ 2021 అక్టోబర్లో గురజాల శాసనసభ్యు లు కాసు మహేశ్‌రెడ్డి తన నియోజకవర్గంలోని మూడు పోలింగ్ బూత్ లు మార్చాలని అప్పటి జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారన్నారు. సదరు లేఖను కలెక్టర్ ఆర్డీవోకు పంపితే, ఆర్డీవో ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో విచా రించి, స్థానికంగా అన్ని పార్టీలతో సంప్రదించాకే నిర్ణ యం తీసుకోవాలి. కానీ అవేవీ చేయకుండా ఏక పక్షంగా వ్యవహరించిన అధికారులు, పోలింగ్ బూత్ లు మార్చేశారు. గ్రామాల్లో ఏ పోలింగ్ బూత్‌లను ఎలాంటి ఇబ్బంది లేని చోట ఉంచాలి. సాధారణంగా ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతాల్లో గ్రామాల్లో ప్రజల మధ్య పట్టింపులు, పంతాలు ఎక్కువగా ఉంటాయి. ఒక వీధిలోని వారు మరో వీధిలోకి వెళ్లే పరిస్థితే ఉండదు. అలాంటి నియోజకవర్గమైన గురజాల నియోజకవర్గం లోని గ్రామాల్లో పోలింగ్ బూత్‌లు మార్చేశారు. అధి కారులు చేసిన దానిపై స్థానిక టీడీపీ నాయకత్వం కూడా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ సమస్యను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి దృష్టికి తీసుకెళ్లామని అశోక్‌బాబు చెప్పారు.

అలానే ఈ ఏడాది సెప్టెంబర్లో గురజాల నియోజక వర్గంలోని దాచేపల్లి టౌన్‌తో పాటు, మరో రెండు చోట్ల పోలింగ్ బూత్‌లు మార్చారు. ఒక్కోచోట ఒక్కో కారణం చెప్పి బూత్‌లు మార్చారు. ఈ విషయం కూడా ప్రధా నాధికారికి తెలియచేశాం. బూత్‌ల మార్పు అనేది ఇది వరకే జరిగిపోయింది.. దాన్ని ఇప్పుడు సరిచేయడం కుదరదని సదరు అధికారి తెలియచేశారు. మరలా కొత్త ఓటర్ జాబితా వచ్చాక మీరు చెప్పిన అభ్యంతరాలపై పునరాలోచిస్తామని, అప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం తో సంప్రదించి మీరు లేవనెత్తిన సమస్యలపై చర్య లు తీసుకుంటామని ఎన్నికల అధికారి చెప్పారని అశోక్ బాబు చెప్పారు.

గురజాల నియోజకవర్గంలో 6 గ్రామాల్లోని 18 పో లింగ్ బూత్‌లను ఇష్టానుసారం మార్చేశారు. పిన్నెల్లిలో ఒకేచోట 9 బూత్‌లు ఏర్పాటుచేశారు. అది ఎలా సాధ్య మో ఎన్నికల అధికారులు సమాధానం చెప్పడం లేదు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు.. నిబంధనలు ఏవీ క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలు కావడం లేదు. ఈ నెల 27,28తేదీల నాటికి ఓటర్ల జాబితా వస్తుంది కాబట్టి... అప్పుడు కొత్త జాబితా ప్రకారం మా అభ్యంతరాలను మరలా ఎన్నికల కమిషన్ ముందు పెడతామని అశోక్ బాబు తెలిపారు. గురజాల ఎమ్మెల్యే కాసు మహేశ్‌రెడ్డి బూత్‌లు ఎక్కడ పెట్టినా, ఎన్నికలు ఆయన అనుకున్న ట్లు జరగవు. ఈ విషయంపై అవసరమైతే కేంద్ర ఎన్ని కల సంఘాన్ని కూడా సంప్రదిస్తాం. పోలింగ్ బూత్‌లు ఇష్టానుసారం మార్చేసి,తమకు అనుకూలంగా ఓటింగ్ సరళిని మార్చుకుందామని అధికారపార్టీ ఆలోచిస్తే చూస్తూ ఊరుకోబోమని అశోక్‌బాబు స్పష్టం చేశారు.

చైతన్యరథం

# ఉండవల్లి ముసుగు తొలగించారు

## స్కిల్‌పై హైకోర్టులో వేసిన పిటిషన్ తాడేపల్లిలో తయారైనదేనన్న పట్టాభి

- తాడేపల్లి ప్యాలెస్‌లో తయారైన పిటిషన్‌పై గుడ్డిగా సంతకాలు చేశారు
- స్కిల్ కేంద్రాలు లేవు.. పరికరాలు లేవన్న ఉండవల్లి మాటలు అసత్యం
- స్కిల్ కేంద్రాలతో పాటు.. పరికరాలను చూపించేందుకు మేం సిద్ధం
- ఒక్క రూపాయి కూడా అవినీతిలేని స్కిల్ ప్రాజెక్టులో సీబీఐ విచారణ కావాలంటారు..
- రాష్ట్రంలోని లిక్కర్ దందాపై ఎందుకు సీబీఐ విచారణ అడగడం లేదు?



రాజమహేంద్రవరం: తనకు తాను తటస్థ శిఖామణిగా చెప్పుకు తిరిగే వ్యక్తి ఉండవల్లి అరుణ్ కుమార్ అని, ఈ మధ్య కాలంలో నిస్సిగ్గుగా తన ముసుగు తొలగించారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. స్కిల్ డెవలెప్మెంట్ ప్రాజెక్టు విషయంలో సీబీఐ విచారణ కావాలని ఇటీవల హైకోర్టులో ఉండవల్లి వేసిన పిటిషన్ తాడేపల్లిలో తయారైనదేనని పట్టాభి ఆరోపించారు. రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరని పరామర్శించిన అనంతరం పట్టాభి మీడియాతో మాట్లాడుతూ...స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టుకు సంబంధించి పైసా అవినీతి జరగలేదు, కొన్ని లక్షల మందికి శిక్షణ ఇచ్చి యువత జీవితాలను బాగు చేసిన ప్రాజెక్టుగా ప్రపంచమంతా చెబుతున్నారన్నారు. వేల మంది ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా నైపుణ్య శిక్షణ తీసుకుని మంచి ఉద్యోగాలు పొంది తమ జీవితాలు బాగుచేసుకున్నారు. చంద్రబాబు చేపట్టిన స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచింది. యువత మొత్తం ప్రశంసిస్తోంది. కేపీఎంజీ లాంటి సంస్థలు కూడా వారి నివేదికలో ఈ స్కిల్ డెవలెప్మెంట్ ప్రాజెక్టును కేసు స్టడీగా తీసుకున్నాయి. నీతి ఆయోగ్ కూడా ప్రశంసించింది. ఈ ప్రాజెక్టు గురించి అందరూ గొప్పగా మాట్లాడి కీర్తిస్తుంటే ముసుగు వీరుడు అరుణ్ కుమార్ మాత్రం బురద జల్లుతున్నారు. వైసీపీ చేసే అన్ని అవినీతి పనులకు వత్తాసు పలుకుతూ అకారణంగా బురద జల్లుతూ సీబీఐ విచారణ అడుగుతున్నారనా పట్టాభి విమర్శించారు.

ఇటీవల 250 పేజీలకు పైగా ఉన్న పిటిషన్ ను హైకోర్టులో అరుణ్ కుమార్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విమర్శలు రావడంతో రెండు రోజుల క్రితం మళ్లీ మీడియా సమావేశం పెట్టి తాను చేసిన పనిని సమర్థించుకున్నారు. ముసుగు వీరుడు అరుణ్ కుమార్ వేసిన పిటిషన్ ఆధారంగా అయనకే కొన్ని ప్రశ్నలు వేస్తున్నా. ఆయన హైకోర్టులో వేసిన పిటిషన్ తాడేపల్లి ప్యాలెస్ లో సిద్ధం చేసినదే అని రుజువు చేస్తున్నా. రాష్ట్రంలో అసలు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు లేవు, సెంటర్లలో పరికరాలు రాలేదు, ఏమీ లేని ప్రాజెక్టుతో వందల కోట్ల అవినీతి జరిగిందని ఉండవల్లి మాట్లాడారు. అరుణ్ కుమార్ గారూ...మీరు పిటిషన్ వేసినప్పుడు కనీసం అందులో ఏముందో చదువుకోవాలి కదా..తాడేపల్లి ప్యాలెస్ పిటిషన్ పంపిందని గుడ్డిగా సంతకాలు చేస్తారా.? ఉండవల్లి వేసిన పిటిషన్‌లో.. థర్డ్ పార్టీ ఆడిట్ బృందం స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలన్నింటినీ పరిశీలించింది, వారి పరిశీలనలో కొన్ని మాయమయ్యాయని కనుగొంది.. అందువల్ల వాటిమీద సీబీఐ దర్యాప్తు జరపాలని హైకోర్టును కోరారు. ఇదే పిటిషన్ లో థర్డ్ పార్టీ ఆడిట్, ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికలను కూడా ఉండవల్లి జతపరిచారు. ఆ నివేదికను ఉండవల్లి అసలు చదివారా.? పిటిషన్‌తో జత చేసిన శరత్ అసోసియేట్స్ రిపోర్టును ఉండవల్లి చదవలేదనే విషయం ఆయన మాట్లాడిన మాటలతోనే స్పష్టమైంది. ఉండవల్లి ఆ రిపోర్టును చదివే ఉంటే.. శరత్ అసోసియేట్స్ బృందం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు పరిశీలించింది.. దానిలో కొన్ని పరికరాలు మాయమయ్యాయని తేల్చిందని చెప్పేవారు కాదు. ఎందుకంటే శరత్ అసోషియేట్స్ ఫోరెన్సిక్ నివేదికలోని పేజీ నంబర్ 12లో స్పష్టంగా..మేము స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను భౌతికంగా తనిఖీలు చేయలేదు, పరిశీలించలేదని పేర్కొన్నారు. దీనికి కారణం భౌతికంగా తనిఖీ చేయొద్దని తమకు ప్రభుత్వం చెప్పటమేనని శరత్ అసోషియేట్స్ ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్టులో రాశారు. ఇవేమీ చదవకుండా హైకోర్టులో పిటిషన్ వేస్తారా ఉండవల్లి? నేను పెద్ద మేధావిని, నాకుంటే పెద్ద మేధావి ప్రపంచంలో లేడని మీకు మీరే సర్టిఫికెట్ ఇచ్చుకుంటారా. ఉండవల్లి చెప్పే అసత్యాలను ప్రజలు గమనించాలి. అసత్యాలు మాట్లాడే ఉండవల్లి ఇతరులకు పాఠాలు చెప్పడమేంటి. మీరు ఏం పిటిషన్ వేశారో ఒకసారి చదువుకోండి. తాడేపల్లి కొంప చెప్పిన ప్రకారమే ఉండవల్లి పని చేస్తున్నారని చెప్పడానికి ఈ ఆధారం సరిపోదా? సీమెన్స్ వారికి స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు గురించి తెలియదని, వారికి తెలియకుండానే నడిపించారని ఉండవల్లి మాట్లాడుతున్నారు. సీమెన్స్ కంపెనీకి చెందిన అనాది ఎండీ సునీల్ మాథుర్.. చంద్రబాబును స్వయంగా సచివాలయంలో కలిసి మాట్లాడింది మీకు తెలియదా. అగ్రిమెంట్ పై సీమెన్స్ డైరెక్టర్ సంతోష్ సావంత్ స్వయంగా సంతకాలు చేసిన విషయం మీకు తెలియదా.? సంతోష్ సావంత్ అనే డైరెక్టర్ అగ్రిమెంట్ పై సంతకాలు చేశారని ఉండవల్లి వేసిన పిటిషన్ లో కూడా ఉంది. సీమెన్స్ ఎండీ ఏషియా పసిఫిక్ ఉన్నతాధికారి.. డిజైన్‌టెక్ కు పంపిన మెయిల్స్ ను బయటపెట్టి మేము పబ్లిక్ డొమైన్ లో పెట్టాం. స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టుకు సంబంధించి వాస్తవాలతో కూడిన పుస్తకాలు కూడా ప్రచురించాం. అవి కూడా ఉండవల్లి అరుణ్ కుమార్ చూసుకోవాలి. వాస్తవాలు చూడకుండా మీడియా ముందుకు వచ్చి బురద జల్లితే ప్రజలు విశ్వసించరు. రెండేళ్ల క్రితం ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఏం తేల్చారు.? మనీ ట్రాన్సాక్షన్ కు సంబంధించి ఎటువంటి ఆధారాలూ లేవని రిమాండ్ రిపోర్టులోనే ఉంది..ఇది మీకు తెలియదా ఉండవల్లి.? టెరాసాఫ్ట్ కంపెనీ అనేది ఫైబర్ నెట్ తో సంబంధం ఉన్న కంపెనీ. ఏ కంపెనీ ఏ ప్రాజెక్టులో ఉందో కూడా కనీస సమాచారం లేదు. స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టుకు..టెరాసాఫ్ట్ కు అసలు సంబంధమే లేదు..కానీ దానిపైనా బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. సీమెన్స్ డైరెక్టర్ ఈడీకి ఇచ్చిన వాంగ్మూలంలో తమ సంబంధంతోనే ప్రాజెక్టును ఏర్పాటు చేశామని చెప్పారు. మా పార్టీ నేతలు స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్లను పరిశీలించారు..వస్తామంటే మీకు కూడా చూపిస్తాం. ఇదుపులపాయ ఐఐఐటీకి వచ్చినా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు చూపిస్తాం..రాజమండ్రి పరిధిలో ఎన్ని కాలేజీల్లో ఉన్నాయో కూడా చూపిస్తాం. రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో అనేక అవినీతి కుంభకోణాలు జరిగితే దానిపై మాట్లాడకుండా స్కిల్ డెవలప్మెంట్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పట్టాభి మండిపడ్డారు.

### మద్యం విషయంలో ఎందుకు మౌనం?

రూపాయి కూడా అవినీతి జరగని స్కిల్ డెవలెప్మెంట్‌లో సీబీఐ విచారణ కావాలని ఉండవల్లి అడుగుతున్నారు. అదే పని రాష్ట్రంలోని లిక్కర్ విషయంలో ఎందుకు చేయడం లేదని అడిగితే..నా దగ్గర సమాచారం లేదు, సమాచారం లేకుండా పిటిషన్ ఎలా వేస్తామని ఉండవల్లి చెప్తున్నారు. మరి ఏమీ సమాచారం లేకుండా గతంలో క్వార్టర్‌కు రూ.8 ఖర్చు అవుతోంది, పొరుగు రాష్ట్రాల్లో అంత రేటు ఉంటే..మన రాష్ట్రంలో ఇంత రేటు ఉంది, ఎప్పుడూ లేని బూమ్ బూమ్ బీర్లు అమ్ముతున్నారు, వీళ్ల అంతు తేలుస్తా అని రెండేళ్ల క్రితం ఎందుకు మాట్లాడారు? లిక్కర్ పై ఆర్టీఐ ద్వారా సమాచారం అడిగా..నాకు సమాచారం మొత్తం వచ్చేస్తోందని మీడియా ముందు ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారా లేదా.? ఆర్టీఐ ద్వారా అడిగిన ప్రశ్నలు ఏమయ్యాయి..సమాధానాలు రాలేదా..లేక వచ్చినా బయటపెట్టకుండా భద్రపరిచారా.? జవాబు వచ్చినా రానట్లు నటిస్తున్నారా.? తలుపు చెక్కతో ప్రతిపక్షాలను కొడుతూ...తమలపాకుతో మరో వైపు జగన్‌ను కొట్టినట్లుగా ఉండవల్లి ప్రవర్తిస్తున్నారు. రామోజీరావు మార్గదర్శి కేసులో అఫిడవిట్ వేసి జగన్ తనకు గొప్పమేలు చేశారని చెప్తున్నారు..దీనిలో మీకు క్విడ్ ప్రోకో ఉందా ఉండవల్లి.? సీబీఐ గురించి ఎంతో గొప్పగా చెప్తున్న ఉండవల్లి... జగన్‌పై సీబీఐ 11 ఛార్జ్‌షీట్లు దాఖలు చేసి పదేళ్లు అవుతోంది..మరి సీబీఐ ఇప్పటిదాకా ఏం చేస్తోంది.? పదేళ్లుగా బెయిల్‌పై తిరిగే జగన్‌పై మీకు పిటిషన్ వేయాలని అనిపించ లేదా.? వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డిని అరెస్టు చేయడానికి కర్నూలు వెళ్లి 3 రోజులు చేతులు కట్టుకుని సీబీఐ కూర్చుంది. అవినాష్ రెడ్డి ఆసుపత్రిలో దాక్కుంటే గడపదాటే ప్రయత్నం కూడా చేయని సీబీఐకి మీరు సర్టిఫికెట్ ఇస్తారా? లిక్కర్ పై మీరు సేకరించిన సమాచారం ఏమైంది..ఎందుకు పిటిషన్ వేయలేదు.? రాష్ట్రంలో జరిగే లిక్కర్ కుంభకోణంపై సీబీఐ విచారణ కోరుతూ కోర్టులో పిటిషన్ వేస్తాం. వ్యక్తిగత లాభాల కోసం మీరు నోరుమూసుకుని కూర్చున్నా హైకోర్టులో పిటిషన్ వేస్తాం.

ఉండవల్లి నిజాయితీగా మాట్లాడినప్పుడే తటస్థ శిఖామణిగా పిలుచుకోవాలి. చంద్రబాబుపై చూపించ డానికి ఆధారాలు లేక 17ఏ వర్తించదని చెప్తున్నారు. గవర్నర్ అనుమతి లేకుండా అక్రమంగా అరెస్టు చేశారు. గవర్నర్ మాజీ సుప్రీం జడ్జి.. చేతనైతే ఆయన కు ఆధారాలు చూపించండి. జగన్ చేసిన తప్పులపైన మా దగ్గర సవాలక్ష ఆధారాలు ఉన్నాయి. 17ఏ అమల్లో ఉన్నా ఆధారాలతో గవర్నర్‌కు చూపించి, గవర్నర్ అనుమతితో జగన్‌పై చర్యలు తీసుకుంటాం. ఎదుటివాళ్లకు సెక్షన్లు తెలియనట్లుగా ఉండవల్లి మాట్లాడుతున్నారు.

జగన్ కేసులకు.. చంద్రబాబుపై పెట్టిన కేసుకు సంబంధం ఉందా.? జగన్ కంపెనీల్లోకి డబ్బులు వచ్చిన విధంగా చంద్రబాబుకు చెందిన హెరిటేజ్ కంపెనీ, వారి కుటుంబ సభ్యుల అకౌంట్లోకి డబ్బులు వచ్చాయా.? జగతి పబ్లికేషన్ లోకి, ఇందిరా టెలివిజన్ లోకి, కార్మెల్ ఏషియాలోకి, సండూర్ పవర్ ప్రాజెక్టులోకి డబ్బులు వచ్చాయి... దీన్ని అంటారు అవినీతి అని. జగన్ అవినీతి ఏంటో ప్రజలకు తెలీదా.. తండ్రిని అడ్డంపెట్టుకుని ఎంత సంపాదించారో, ఈ నాలుగున్నరేళ్లలో అధికారాన్ని అడ్డంపెట్టుకుని ఎంత తిన్నారో ప్రజలకు తెలుసు. జగన్ సీబీఐ కేసుల గురించి ఉండవల్లి అరుణ్‌కుమార్‌కు తెలియకపోతే నేనే వచ్చి పాఠాలు చెబుతానని పట్టాభి అన్నారు

### భువనేశ్వరిని పరామర్శించడం నేరమా

చంద్రబాబును అరెస్టు చేశాక భువనేశ్వరి రాజమండ్రిలో ఉండటం నేరమా..ఆమెను పరామర్శించడం నేరమా.? ఓదార్పు యాత్రతో జగన్ ఏడాదిపాటు రాష్ట్రంలో తిరిగాడు..అది నేరంకాదా.? సోనియా గాంధీ తనను అడ్డుకున్నారని ఆ రోజు జగన్ చెప్పాడు. మరి ఆ బుద్ధి ఈ రోజు ఏమైంది. పరామర్శ కోసమే పార్టీ పెట్టానని అన్నావు..మరి భువనేశ్వరిని పరామర్శించడానికి ప్రజలు వస్తుంటే అడ్డుకుంటావా.. అందుకే నిన్ను సైకో అనేది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు దాటుకుని వస్తారు. భువనేశ్వరిని కలవకూడదని ఏ చట్టం ప్రకారం నోటీసులిస్తారు.? రాజారెడ్డి రాజ్యాంగం ఇంతే అంటే ప్రజలు బంగాళాఖాతంలో కలిపేస్తారు.

నిన్ను నువ్వే కాపాడుకోలేవు..అందుకే పిచ్చి పీక్స్‌కు వెళ్తోంది. లండన్ వెళ్లింది పిచ్చి పీక్స్ కు వెళ్లినందుకే. నీకు చేతనైతే ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడు. మాతో పాటు మీరు కూడా ప్రజల్లోకి వెళ్లండి.. నాలుగున్నరేళ్లలో కష్టంలో ఉన్న ఒక్కరింటికైనా వెళ్లావా.? ఊరికొక ప్యాలెస్ కట్టుకున్నావు. రిషికొండలో రూ.25 లక్షలు విలువ చేసే కమోడ్ ఏర్పాటు చేసుకున్నావు..ఆ డబ్బులతో మధ్యతరగతి వాళ్లకు ఒక ఇల్లు నిర్మించవచ్చు. విచ్చలవిడిగా కోట్లు తగలేసి ప్యాలెస్ కట్టుకున్నావు. విశాఖలో ఇప్పటికే సగం భూములు మింగేశావు..ఇప్పుడు కొండపైకి ఎక్కి ఎక్కడ భూములున్నాయో చూస్తావు. ఈయన దోచుకున్న సొమ్ము తరలించాలంటే ట్రక్కులు, విమానాల సరిపోవు.. ఓడలైతే సరిపోతాయి.. కంటెయినర్లలో సొమ్మును విదేశాలకు తరలిస్తాడు. ఓడిపోయాక ఏ దీవిలోనో కూర్చుని రాజధాని ప్రకటించుకుంటారు. ఓటమిని కూడా జీర్ణించుకునే స్థితిలో జగన్ లేడు. నాలుగున్నరేళ్లలో విశాఖకు ఒనగూర్చింది ఏంటి.? మేము తెచ్చిన కంపెనీలకు రిబ్బన్ కటింగ్ చేసుకున్నాడు తప్పితే కొత్తగా ఏం చేశాడు.? విమానాశ్రయం చుట్టూ ఉన్న భూములు, సింహాచలం చుట్టూ ఉన్న భూములు, అసైన్డ్ భూములన్నీ దోచుకున్నాడు.

ఉన్న కంపెనీలను తరిమేశాడు. లులూ మాల్ ను హైదరాబాద్ లో చూస్తే తలదించుకునే పరిస్థితి..దాన్ని విశాఖ నుండి తరిమేశారు. వారు జీవితంలో ఇక ఏపీలో పెట్టుబడులు పెట్టబోమని చెప్పారు. జగన్ విశాఖ రావొద్దని అక్కడి ప్రజలు దండం పెట్టుకుంటున్నారు. ఏదో విధంగా జగన్ ను అడ్డుకోండని దేవుళ్లని వేడుకుంటున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ఏం పోరాడారు.? పోస్కో వాళ్లను ఇంటికి పిలిచి ఒప్పందం కుదుర్చుకున్నారు. స్టీల్ ప్లాంట్ ను కాపాడాలంటే దాని కింద ఉన్న 7 వేల ఎకరాలు అమ్మాలని సలహా ఇస్తున్నాడు..రియల్ ఎస్టేట్ బ్రోకర్ లా జగన్ మాట్లాడుతున్నాడు. జగన్ ఉత్తరాంధ్ర ద్రోహి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజలు తీర్పు ఇచ్చారు..వైసీపీ పరిస్థితి ఏంటో దాంతోనే తేలిపోయిందని పట్టాభిరామ్ స్పష్టం చేశారు.

### ఉండవల్లి లాంటి వ్యక్తుల మాటలు ప్రజలు నమ్మొద్దు

పైసా అవినీతి జరగని ప్రాజెక్టులో చంద్రబాబును అకారణంగా జైల్లో నిర్బంధించి నోరు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ఉండవల్లి లాంటి వ్యక్తుల మాటలు ప్రజలు నమ్మొద్దు. రాష్ట్రంలోని ఇసుకను కూడా జార్జిరెడ్డి కొడుకు అనిల్ రెడ్డికి జగన్ రెడ్డి కట్టబెడుతున్నారు. రాజమండ్రి చుట్టుపక్కల ఉన్న ఇసుక ర్యాంపుల గురించి ఉండవల్లి మాట్లాడరా.? స్కిల్ డెవలెప్మెంట్ ప్రాజెక్టు కేసులో ఈడీ ఎక్కడైనా చంద్రబాబు ముద్దాయి అని చెప్పిందా? జీఎస్టీ అధికారులు ఏమైనా చెప్పారా. పన్ను ఎగవేతకు పాల్పడితే దాన్ని వసూలు చేసుకోవడానికి సోదాలు జరిపారు. ఎక్కడా రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు దోచుకుందని,గానీ చంద్రబాబుకు సంబంధం ఉందని గానీ చెప్పలేదు. ఒక కంపెనీ పన్ను చెల్లించకపోతే మాకేం సంబంధం? పోలవరం పనుల్లో మెగా ఇంజనీరింగ్ వాళ్లు పన్ను కట్టకపోతే ప్రభుత్వానికి సంబంధమా అని పట్టాభి ప్రశ్నించారు.

చైతన్యరథం

# ఉప ముఖ్యమంత్రి స్థానంలో ఉండి బుద్ధి, జ్ఞానం లేకుండా మతిలేని మాటలు

## నారాయణస్వామిపై మండిపడ్డ రాజకుమారి

- మంత్రులు, వైసీపీ నేతలతో ఇష్టమొచ్చినట్లు ఎవరు మాట్లాడిస్తున్నారో ప్రజలకు తెలుసు
- ఎన్టీఆర్, చంద్రబాబునాయుడి కుటుంబాలను ఉద్దేశించి అనరాని మాటలనేవారు అసలు మనుషులేనా
- భువనేశ్వరి, బ్రాహ్మణి పిలుపు ఇచ్చిన నిరసనలు విజయవంతం కావడంతో పాలకుల్లో భయం

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, ఇతర కుటుంబసభ్యులు, దివంగత ఎన్టీఆర్ కుటుంబాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి, మంత్రులు, వైసీపీ నేతలు, మాట్లాడే తీరు చూస్తే వాళు అసలు మనుషులేనా అనే సందేహం తోపాటు, చెప్పలేనంత అసహ్యంకలుగుతోందని మాజీమంత్రి నన్నపనేని రాజకుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ నాయకుడు చంద్రబాబునాయుడికి మద్దతుగా గళం వినిపిస్తున్న వారికి, ఆయన సతీమణి భువనేశ్వరికి, కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తూ, ధైర్యం చెప్పేవారికి చేతులెత్తి నమస్కరిస్తున్నామన్నారు. చంద్రబాబు త్వరగా బయటకు రావాలని, ఆరోగ్యంగా ఉండాలని దైవాన్ని ప్రార్థిస్తున్నవారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, చంద్రబాబు ఎప్పటికైనా కడిగిన ముత్యంలా బయటకువస్తారన్నారు. కానీ రాష్ట్రంలో మానవత్వం రోజురోజుకీ మంటగలిసిపోతుందనే బాధ కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ దివంగత ఎన్టీఆర్ ఎప్పుడు చనిపోయారో, చంద్రబాబు - భువనేశ్వరిల వివాహం ఎప్పుడు జరిగిందో తెలియకుండానే ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మతిలేకుండా మాట్లాడారా అని ప్రశ్నించారు.

ఉపముఖ్య మంత్రిగా ఉన్న నారాయణస్వామి అలా ఇంగితం లేకుండా మాట్లాడతారని అసలు ఊహించలేదు. ఆయన తన స్థాయిని మరిచి, విజ్ఞత కోల్పోయి మాట్లాడారు. ఆయన తనకు తానే మాట్లాడారా..లేక ఎవరైనా ఆయనతో మాట్లాడించారా? అర్థం తెలిసే ఆయన మాట్లాడారా? రాజకీయాల్లో నారాయణస్వామి ఎప్పటినుంచి ఉన్నారు.. దివంగత ఎన్టీఆర్ కుటుంబం, చంద్రబాబు ఎప్పటి నుంచి ఉన్నారు. తండ్రిని చంపిన వ్యక్తిని భువనేశ్వరి పెళ్లి చేసుకుంది, తన భర్తను చంపడానికి ఆమే ఆహారంలో ఏదో కలుపుతోంది అనడానికి నారాయణస్వామికి నోరెలా వచ్చింది? ఎన్టీఆర్ మరణించింది 1996లో అయితే, చంద్రబాబు నాయుడు,భువనేశ్వరిల వివాహం జరిగింది 1981లో. ఇంత చిన్న విషయం కూడా తెలియకుండానే నారాయణస్వామి మతిలేకుండా మాట్లాడారా అని రాజకుమారి విమర్శించారు.

### ఎన్టీఆర్ మరణానికి కారకులెవరో నారాయణస్వామికి తెలియదా?

దివంగత ఎన్టీఆర్ చనిపోవడానికి కారణం ఎవరో నారాయణస్వామికి,ఆయనతో మాట్లాడించే వారికి తెలియదా? ఎన్టీఆర్ ఎప్పుడు చనిపోయారు.. చనిపోయే సమయంలో ఆయన పక్కన ఎవరున్నారు. ఆయన చనిపోవడానికి ఏ మందులు వాడారు.. ఎలాంటి ఆహారం తిన్నారు... ఇంకా అనేక ప్రశ్నలకు ఇప్పుడు అధికారంలో ఉన్నవారికి సమాధానం తెలుసుకదా! ఎవరైతే ఎన్టీఆర్ మరణానికి కారకులో వారిని మీ పార్టీలోనే పెట్టుకొని, ఏదో పదవిచ్చి మరీ ఆమెతో ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల్ని, చంద్రబాబుని, ఆయన కుటుంబాన్ని తిట్టిస్తున్నది మీరుకాదా? దేవాదాయశాఖ మంత్రిగా ఉన్న కొట్టు సత్యనారాయణ పవిత్రమైన పదవిలో ఉన్నాననే విషయం మర్చి, అపవిత్రంగా అసభ్యంగా మాట్లాడుతున్నాడని రాజకుమారి తప్పుబట్టారు.

### భువనేశ్వరిని కలవడానికి వెళ్లేవారిని అడ్డుకోవడం పాలకుల భయానికి నిదర్శనం

చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని కలవడానికి వెళ్లేవారిపై ఈ ప్రభుత్వం ఎందుకు అంత కర్కశంగా వ్యవహరిస్తోంది. మాజీ మంత్రి కొల్లు రవీంద్రను అరెస్ట్ పేరుతో అన్యాయంగా నిర్బంధిస్తారా? ఒకవైపు చంద్రబాబునాయుడి గురించి ఎవరూ ఆలోచించడం లేదంటారు.. మరోపక్క ఆయనకు మద్దతుగా బయటకు వచ్చేవారిని పోలీసుల సాయంతో అడ్డుకుంటారు. ఇదేనా మీ పాలన? భువనేశ్వరికి అండగా ఉండటానికి మేం ఆమె వద్దకు వెళ్లకూడదా? ఆమెకు ధైర్యం చెప్పకూడదా? చెవులుండి వినలేని చెవిటి వాళ్లలా... కళ్లుండి చూడలేని కబోదుల్లా, మెదడు ఉండీ మొద్దుబారిపోయిన వాళ్లలా వైసీపీ నేతలు, మంత్రుల ప్రవర్తన



ఉంది. చంద్రబాబునాయుడికి జైల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా వేధిస్తారా? ఆయనకు ఏసీ పెట్టాలంటే దాన్ని కూడా తప్పు పడతారా? భువనేశ్వరి ఎలాంటి మనిషో మాకు తెలుసు. ఆమె వ్యక్తిత్వం,హుందాతనం, అందరితో గౌరవంగా ప్రవర్తించే తీరు నిజంగా ప్రశంసనీయం. భువనేశ్వరిని ఒక్క మాటన్నా సహించేది లేదు. గతంలో లోకేశ్‌ను ఇష్టమొచ్చినట్టు హేళన చేశారు. నేడు అదే వ్యక్తి మాటతీరు.. పనితీరు దెబ్బకి ఈ ప్రభుత్వమే భయపడుతోంది. కావాలనే యువగళం ఆపేయాలని, చంద్రబాబుని అడ్డుకోవాలని పథకం ప్రకారమే టీడీపీ అధినేతను అన్యాయంగా జైలుకు పంపారు. మొన్నటివరకు చంద్రబాబు, లోకేశ్‌లను చూసి భయపడిన ప్రభుత్వం.. నేడు భువనేశ్వరి, బ్రాహ్మణిలను చూసి బెంబేలెత్తుతోంది. భువనేశ్వరి, బ్రాహ్మణి పిలుపుతో చేపట్టిన మోతమోగిద్దాం.. కాంతితో క్రాంతి.. న్యాయానికి సంకెళ్లువంటి కార్యక్రమాలు దిగ్విజయంగా విజయవంతం అయ్యాయి. అతివలైనా సరే మొక్కవోని ధైర్యంతో వారు ప్రజల్లో తీసుకొస్తున్న చైతన్యాన్ని చూసి ఓర్వలేకనే ఈ ప్రభుత్వం, మంత్రులు ఇష్టానుసారం పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. దివంగత హరికృష్ణ, భువనేశ్వరి అంటే దివంగత ఎన్టీఆర్‌కు ఎనలేని ప్రేమాభి మానాలు. భువనేశ్వరిని భువనమ్మ అని ఎన్టీఆర్ ముద్దుగా పిలిచేవారు. భువనేశ్వరి హెరిటేజ్ సంస్థను, ఎన్టీఆర్ ట్రస్ట్‌ను, ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌ను చూసుకుంటూ ఎంతో కష్టపడుతున్నారు. ఒక మానవతామూర్తిగా, గొప్ప తల్లిగా, భార్యగా,అత్తగా,గృహిణిగా, వ్యాపారవేత్తగా ఆమె బహుముఖపాత్ర పోషిస్తూ ఆదర్శ స్త్రీమూర్తిగా నిలుస్తున్నారు. తన తండ్రి స్థాపించిన పార్టీని, తన భర్తను, బిడ్డను కాపాడుకోవడం కోసం బయటకొచ్చిన మహిళను ఉద్దేశించి సభ్యతా,సంస్కారంమరిచి నీతిమాలిన వ్యాఖ్యలుచేస్తారా అని రాజకుమారి మండిపడ్డారు.

### జగన్ లాగా జైల్లో రాజభోగాలు కావాలని చంద్రబాబు అడిగారా?

జగన్మోహన్‌రెడ్డి జైల్లో ఉన్నప్పుడు విలాసవంతమైన జీవితం గడిపారు, రాజభోగాలు అనుభవించారు. ఎప్పుడంటే అప్పుడు ఆయన కుటుంబసభ్యులు ఆయన్ని కలిశారు. చంద్రబాబుకూ అలాంటి స్వేచ్ఛ కావాలని మేం గానీ, ప్రజలు గానీ కోరడం లేదే? కనీస సౌకర్యాలు కల్పించమంటే దానికే ఇష్టానుసారం మాట్లాడతారా? చంద్రబాబునాయుడికి మద్దతుగా ప్రపంచవ్యాప్తంగా ఎంతమంది గళం విప్పుతున్నారో ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి కనిపించడం లేదా? చంద్రబాబు చేసిన మంచిపనులు.. ఆయన దూరదృష్టి వల్లే తాము నేడు ఉన్నతస్థానాల్లో ఉన్నామంటున్న యువత గళం మీకు వినిపించడంలేదా అని రాజకుమారి ప్రశ్నించారు.

### బుద్ధి చెప్పడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు

జైలు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడటానికే జైలు అధికారులు.. వైద్యులు చెమటలు కక్కారు. అలాంటిది 40 రోజులుగా చంద్రబాబు జైల్లో ఎండ ధాటికి తీవ్ర ఇబ్బంది పడుతుంటే, ఆయన్ని మాటలతో అవమానిస్తారా? ఆయన కుటుంబ సభ్యుల్ని అనరాని మాటలంటారా? సభ్యత, సంస్కారం, బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడే వైసీపీ నేతలకు, మంత్రులకు, ముఖ్యమంత్రికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. జగన్మోహన్ రెడ్డికి, ఆయన పరివారానికి తగిన శాస్తి చేయడం కోసం జనం ఎదురుచూస్తున్నారు. చంద్రబాబు విషయంలో జగన్ అనుసరిస్తున్న విధానాన్ని, కక్షసాధింపుల్ని, కుట్రల్ని ప్రజలు గ్రహిస్తున్నారని తెలుసుకోండి. ముఖ్యమంత్రి, సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రులు మాట్లాడేముందు నోరు అదుపులో పెట్టుకోవాలని రాజకుమారి హెచ్చరించారు.

---

# సీబీఐ, ఎఫ్.బీఐ కాదు ఏ విచారణకైనా సిద్ధమే

**ఉండవల్లికి సోమిరెడ్డి సవాల్**

**మద్యం, మైనింగ్ కుంభకోణాలు ఉండవల్లికి కనిపించడం లేదా?**

**ఉండవల్లి సీబీఐ విచారణ కోరడం వెనుక ఎవరున్నారో ప్రజలందరూ గమనిస్తున్నారు**



నెల్లూరు, చైతన్యరథం: నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం చవటపాళెంలో నిర్వహించిన ప్రజావేదికలో మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ "స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కేసు పేరుతో చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేసినా ఈ రోజుకీ ఈసమెత్తు అవినీతి జరిగినట్టు చూపలేకపోయారు. 36మందిపై కేసు బనాయించిన తర్వాత 37వ నిందితుడిగా చంద్రబాబు నాయుడిని చేర్చారు. అరెస్ట్ చేసిన తర్వాత ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరు పెట్టారు. ఈరోజుకీ ఫలానా లావాదేవీలో అవినీతి జరిగిందని నిరూపించలేకపోయారు. మొదట 3వేల కోట్లు, ఆ తర్వాత 370కోట్లు అన్నారు. చివరకు రూ.27 కోట్లు పార్టీఫండ్ కిందవచ్చిందని అడిషనల్ అడ్వకేట్ జనరల్ అన్నారు. ఆ రూ.27కోట్లు కూడా ఎలక్ట్రోరల్ బాండ్లు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసి నా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో సీబీఐ విచారణ జరగాలని మేధావి ఉండవల్లి అరుణ్‌కుమార్ హై కోర్టులో పిల్ వేశారు. సీబీఐ,సీఐఏ, ఎఫ్.బీ.ఐ కాకపోతే అంతర్జాతీయస్థాయిలో పేరున్న ఏ విచారణను ఉండవల్లి కోరినా మాకు అభ్యంతరం లేదు. ఏ విచారణ జరిపించుకున్నా ఒక్క అవినీతి రూపాయి జరిగినట్టు చూపించే అవకాశమే లేదు. జగన్‌రెడ్డి తన తండ్రి అధికారాన్ని అడ్డుబెట్టుకుని రూ.43వేల కోట్ల అక్రమాస్తులు కూడగట్టినట్టు సీబీఐ, ఈడీ ఆధారాలతో సహానిరూపించాయి. ఆకేసుల్లో జగన్‌రెడ్డి, విజయసాయి రెడ్డితో పాటు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కూడా జైలు జీవితం గడిపివచ్చారు. ప్రజాప్రతినిధులపై నమోదైన అవినీతి కేసుల్లో విచారణ ఏడాదిలో పూర్తికావాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నా పదేళ్లుగా బెయిల్‌పై తిరుగుతున్నారు. మేధావినని చెప్పుకునే ఉండవల్లికి అవి కనిపించడం లేదా.. అలాంటి వాటిని ప్రశ్నించలేరా? కరెన్సీ నోటుకు తప్ప డిజిటల్‌గా ఏ రూపంలో మద్యం విక్రయించబోమని జగన్‌రెడ్డి పట్టుబట్టి భారీ కుంభకోణానికి పాల్పడుతున్నారు. ఏపీ ప్రభుత్వం విక్రయిస్తున్న మద్యం అత్యంత ప్రమాదకరమని ప్రకటించిన ఉండవల్లి దానిపై ఎందుకు సీబీఐ విచారణ కోరడం లేదని ప్రశ్నించారు.

---

# కోడికత్తి కేసుకు బ్రేకులు?

**విశాఖ ఎన్ఐఏ కోర్టులో విచారణ 8 వారాలు నిలుపుదల**

కోడికత్తి కేసు కోల్డ్ స్టోరేజీలోకి వెళుతోందా? జరుగుతున్న పరిణామాలు అలానే కనిపిస్తున్నాయి. విశాఖ ఎన్ఐఏ కోర్టులో జరుగుతున్న కోడికత్తి కేసు విచారణను ఎనిమిది వారాలు నిలిపివేస్తూ రాష్ట్ర హైకోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో లోతైన దర్యాప్తు కోరుతూ ముఖ్యమంత్రి జగన్ వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హై కోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జగన్ పిటిషన్‌పై విచారణను ఆరు వారాలు వాయిదా వేసింది. తాను ప్రధాన నిందితుడిగా ఉన్న అక్రమాస్తుల కేసులను రకరకాల పిటిషన్లతో విచారణకు రాకుండా చేసుకుంటున్న జగన్‌రెడ్డి.. చివరికి తాను బాధితుడిగా ఉన్న కోడికత్తి కేసునూ అదే బాట పట్టి స్తున్నారు. లోతైన దర్యాప్తు జరిపించాలని జగన్ రెడ్డి వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఎన్ఐఏకు నోటీసులు జారీ చేసింది. దిగువ కోర్టులో విచారణ నిలిపివేసింది. ఇంతకుముందు కోడికత్తి కేసులో విచారణ పూర్తయి అభియోగాల నమోదు సమ యంలో.. దీనిపై మరింత లోతైన దర్యాప్తు జరిపించాలని, కుట్ర కోణం వెలికి తీయాలని విజయవాడ ఎన్ఐఏ కోర్టులో జగన్ రెడ్డి పిటిషన్ వేశారు. విశాఖ విమానాశ్రయంలో 2018, అక్టోబర్ 25న అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిపై కోడికత్తితో జనపల్లి శ్రీనివాసరావు దాడిచేశాడు. తనపై దాడిచేసిన శ్రీనివాసరావుకు నేర చరిత్ర ఉన్న విషయం తెలిసికూడా అతడిని విమానాశ్రయంలోని రెస్టారెంట్‌లో ఉద్యోగిగా చేర్చుకున్నారని జగన్ పిటిషన్‌లో పేర్కొన్నాడు. ఆ రెస్టారెంట్ యజమాని హర్షవర్ధన్ టీడీపీ సానుభూతిపరుడని, 2014 ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున గాజువాక అసెంబ్లీ టిక్కెట్ కూడా ఆశించాడని పేర్కొన్నాడు. హర్షవర్ధన్, టీడీపీ అధినేత చంద్రబాబు ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారని చెబుతూ, ఒక పథకం ప్రకారమే శ్రీనివాసరావును విమానాశ్రయంలోని రెస్టారెంట్‌లో ఉద్యోగిగా చేర్చుకుని తనపై దాడి చేయించారని జగన్ తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. ఈ విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని లోతైన కుట్ర కోణంపై విచారణ జరిపించాలని కోరాడు. అయితే జగన్ పేర్కొన్న అంశాలను విజయవాడలోని ఎన్ఐఏ కోర్టు కొట్టేసింది. జగన్ ఆరోపణల్లో వాస్తవం లేదని తేల్చుతూ ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇందులో ఎలాంటి కుట్రా లేదని తేల్చింది. జగన్ అభిమాని అయిన జనపల్లి శ్రీనివాసరావు ఆయనకు సానుభూతి తెచ్చేందుకే కోడికత్తితో దాడి చేశాడని స్పష్టం చేసి జగన్ వేసిన పిటిషన్ కొట్టేసింది. ఎన్ఐఏ కోర్టులో కాదనే సరికి.. హైకోర్టులో జగన్ తాజాగా పిటిషన్ వేశాడు.ఎలాగైనా విచారణ ఆగిపోవాలని ఆయన కోరుకుంటున్నట్లుగా కనిపిస్తోంది. కోడికత్తి కేసు నిందితుడు జనపల్లి శ్రీనివాసరావు ఐదేళ్ల నుంచి జైల్లో ఉన్నాడు. ఆయనపై కనీస కనికరం కూడా చూపించడం లేదు. లాయర్లు, కుటుంబ సభ్యులతోనూ మాట్లాడనివ్వడం లేదు. జగన్ కోర్టుకు వచ్చి వాంగ్మూలం ఇస్తే, శ్రీనివాసరావుకు బెయిల్ వస్తుందని అతడి తరపు న్యాయవాది ఎంత మొత్తుకుంటున్నా జగన్ కనీసం కోర్టు మొఖం కూడా చూడకుండానే ఐదేళ్లు గడిపేశాడు. ఎలా చూసినా.. జగన్ రెడ్డి నిందితుడు అయినా బాధితుడు అయినా కోర్టుల్లో కేసులు ముందుకు సాగకుండా చేసుకోవడంలో పిటిషన్ల మీద పిటిషన్లు వేసి సక్సెస్ అవుతున్నాడు. ఆ కేసులన్నీ ఎప్పుడు తేలతాయో!

---

# జగన్‌తో కలిసి జైలుకూడు తిన్న విషయం మరిచి చంద్రబాబుపై విమర్శలా

**ఎంపీ మోపిదేవిపై కొల్లు రవీంద్ర మండిపాటు**

అమరావతి:జగన్‌తో కలిసి జైలుకూడు తిన్న ఎంపీ మోపిదేవి వెంకటరమణ.. తమ పార్టీ అధినేత చంద్రబాబునాయుడుపై విమర్శలు చేయడం సిగ్గుచేటని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జైలు కూడు తినడానికి అలవాటు పడ్డ వైసీపీ నేతలకు ప్రజల చేత తిట్లు తిన్నా సిగ్గు రావడం లేదు. చంద్రబాబు నాయుడు రూ.6 లక్షల కోట్ల అవినీతి చేసాడంటున్నారు. మరి నాలుగున్నరేళ్ల నుంచి ఏం పీకారు? చంద్రబాబును అరెస్ట్ చేసి 40రోజులైనా ఒక్కఆధారం సేకరించలేకపోయారు. సిగ్గులేకుండా ఇంకాచేతకాని కబుర్లు ఎందుకు. చంద్రబాబుపై కేసు పెట్టి కక్ష తీర్చుకున్నారే తప్ప.. రూపాయి అవినీతి నిరూపించలేకపోయారు. మోపిదేవీ..నీ అవినీతి కేసుల భాగస్వామి జగన్‌రెడ్డి 43వేల కోట్ల ప్రజల సొమ్ము కాజేశాడని సీబీఐ, ఈడీ చార్జిషీట్లు వేశాయి. పదేళ్ల నుండి బెయిల్‌పై ఉన్న నీ అవినీతి పార్టనర్ బెయిల్ రద్దు ఐతే మీ పరిస్థితి ఏంటో ఆలోచించుకో. చంద్రబాబు రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం, జగన్ రాజకీయ జీవితం ఇక చిరిగిన పుస్తకమే. కౌంట్ డౌన్ మొదలైంది చంద్రబాబుకి కాదు.. వైసీపీ నేతలకి. వచ్చే ఎన్నికల తర్వాత వైసీపీ నేతల్ని రాష్ట్ర పొలిమేరలు దాటి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మంగళవారం ఒక ప్రకటనలో కొల్లు హెచ్చరించారు.

# చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై 35వ రోజూ కొనసాగిన నిరసనలు

అమరావతి చైతన్యరథం: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ టీడీపీ శ్రేణుల నిరసనలు 35వ రోజు మంగళవారం కూడా కొనసాగాయి. మేము సైతం అంటూ కర్నూలులో సంఘీభావ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. కర్నూలు ఉమ్మడి జిల్లా నాయకులు, కార్యకర్తలు, జనసేన, సీపీఐ పార్టీల నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం మల్లపాడు గ్రామానికి చేరుకోగా నియోజకవర్గ నాయకులు ఘనస్వాగతం పలికారు. జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని గూడు మస్తాన్ వలి దర్గాలో ముస్లిం మైనార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరు మండలంలో 10వ రోజు ఎమ్మెల్యే గొట్టిపాటి రవి సైకిల్ యాత్ర కొనసాగింది. గురిజేపల్లి, చవిటిపాలెం, తంగేడుమల్లి మీదుగా మిన్నెకల్లు వరకు 8కి.మీ ఎమ్మెల్యే సైకిల్ యాత్ర జరిగింది. చంద్రబాబు అరెస్టు చేసిన విధానం సరికాదంటూ ప్రజలకు వివరిస్తూ సైకిల్ యాత్ర కొనసాగించారు. ర్యాలీలో పెద్దఎత్తున టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ తలపెట్టిన తొమ్మిది రోజుల నవగ్రహ శాంతి హెూమంలో భాగంగా ఆరవ రోజు తెలుగుదేశం పార్టీ టీఎన్‌టియూసి కార్యనిర్వాహక కార్యదర్శి దాపర్తి సీతారామయ్య భూలక్ష్మి దంపతులు, పాకలపాటి రవి వర్మ కృష్ణకుమారి దంపతులు పీటలపై కూర్చుని హెూమం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం మేడూరుగ్రామంలో వేంచేసి ఉన్న అంజనేయ స్వామి వారి దేవస్థానంలో నియోజకవర్గ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో పార్టీ నాయకులతో కలిసి ఇంఛార్జ్ శ్రీరాం తాతయ్య సోమవారం రాత్రి నిద్ర చేశారు. ఉదయం పవిత్ర స్నానాలు ఆచరించి స్వామివారిని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ప్రాతూరులో గ్రామ పార్టీ అధ్యక్షుడు అరవపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్మ పోరాట నిరహారదీక్ష చేపట్టారు. టీడీపీ అధినేత చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని, ఆరోగ్యం కుదుట పడాలని కోరుతూ మంగళవారం దుగ్గిరాల మండలం, కంఠంరాజు కొండూరు గ్రామంలో ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో తెలుగు మహిళలు, నాయకులు పూజలు నిర్వహించారు. మంగళగిరి మండల తెలుగుమహిళ అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ ఆధ్వర్యంలో 50 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుంటూరు నార్త్ ప్యారిస్ చర్చిలో క్రైస్తవ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యానీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పార్థనలలో మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం లాడ్జిసెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ చేపట్టి బాబుతో మేం ఉన్నామంటూ నినాదాలతో హెూరెత్తించారు. తదుపరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గ ఇంఛార్జ్ కలమట వెంకటరమణ మూర్తి ఆధ్వర్యంలో వంశధార నదిలో జలదీక్ష చేపట్టారు. ఒంగోలులో రాష్ట్ర ఉపాధ్యాక్షుడు దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఒంగోలు మినీ స్టేడియం నుంచి చేపట్టిన ర్యాలీలో నల్లదుస్తులు, నల్ల బెలూన్లతో పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలోని స్థానిక వినుకొండ రోడ్ లో ఉన్న శ్రీ అభయ అంజనేయస్వామి దేవస్థానంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల మాజీ అధ్యక్షుడు, టీడీపి రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీ అభయ అంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.















# 'బాబుకు తోడుగా' రాజమహేంద్రవరానికి పోటెత్తిన బీసీ నేతలు

## అక్రమ అరెస్టులకు అదరం బెదరమంటూ నినాదాలు - నారా భువనేశ్వరికి సంఘీభావంగా నిరసన



రాజమహేంద్రవరం చైతన్యరథం: ప్రజాక్షేత్రంలో చంద్రబాబుకు వస్తున్న ఆదరణ, జగన్ రెడ్డి పాలనపై పెరుగుతున్న అసహనాన్ని భరించలేక అక్రమ అరెస్టులకు తెగబడుతున్నారని తెలుగుదేశం పార్టీ బీసీ నేతలు ధ్వజమెత్తారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో నారా భువనేశ్వరికి సంఘీభావంగా ఉదయం నుండి సాయంత్రం వరకు నిరసన చేపట్టారు. జగన్ రెడ్డి ఎన్ని అక్రమాలకు పాల్పడినా చంద్రబాబు చిటికెన వేలుపై వెంట్రుక కూడా కదపలేరన్నారు. బీసీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడుకు మద్దతుగా బీసీ నేతలు రాజమ హేంద్రవరం చేరుకున్నారు. ఈ నేతలకు నందమూరి రామకృష్ణ, ఎమ్మెల్యే లు నిమ్మకాయల చిన్న రాజప్ప గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ మంత్రి కె.ఎస్.జవహర్, జ్యోతుల నెహ్రూ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సంఘీభావం తెలిపారు. జగన్ రెడ్డి కుట్రల్ని నమ్ముకుంటే.. చంద్రబాబు అభివృద్ధిని, న్యాయాన్ని మాత్రమే నమ్ముకున్నారని ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు పేర్కొన్నారు. స్కిల్ కేసులో రూపాయి చంద్రబాబుకు చేరింది అనడానికి ఒక్క ఆధారం కూడా ఇప్పటీ వరకు చూపించలేదు. మరోవైపు అదే కేసులో అందరికీ బెయిల్ ఇచ్చి, చంద్రబాబును మాత్రం బెయిల్ దక్కకుండా చేయడం జగన్ రెడ్డి కక్ష సాధింపులో భాగమేనన్నారు. బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుండి జగన్ రెడ్డి ఆరోపణలు చేయడం తప్ప ఆధారాలు చూపకుండా పిచ్చి తుగ్లక్ నాటకాలు ఆడుతున్నాద న్నారు. చంద్రబాబు యువతకు శిక్షణ ఇచ్చి, ఉద్యోగాలివ్వడమే నేరం అన్నట్లు జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నేతలు అసహనం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి కుట్రలకు కాలం తప్పక సమాధానం చెబుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర శెట్టిబలిజ సాధికార సమితి కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో బీసీ సాధికార సమితి జోన్ 2 ఇంఛార్జి చెల్లుబోయిన శ్రీనివాస్, తూ.గో బీసీ సెల్ అధ్యక్షులు పితాని జె.శివరామకృష్ణ, జోన్ 4 జోన్ 5 బిసి కోఆర్డినేటర్లు తాడి బోయిన చంద్రశేఖర్ యాదవ్ ఎల్‌బని నరసింహులు అనంతపురం మాజీ జడ్పీ చైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు పెరేపి ఈశ్వర్ చిత్తూరు పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం, ఎంబీసీ రాష్ట్ర కన్వీనర్ పెంద్ర రమేష్, రాష్ట్ర రెడ్డి కన్వీనర్ కొంద శంకర్ రెడ్డి, రాష్ట్ర బట్రాజు కన్వీనర్ హనుమంతు, రాష్ట్ర వడ్డెర కమిటీ కన్వీనర్ వెంకట్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు తిరుపాల్ బాబు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి చుక్కా ధనంజయ యాదవ్, రాష్ట్ర కురుబ కన్వీనర్ రమణ, కుమ్మరి శాలివాహన రాష్ట్ర కన్వీనర్ పోతులయ్య, మేదర రాష్ట్ర కన్వీనర్ ఏసుబాబు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులునల్ల మేకల వెంకటేశ్వర్లు, రాష్ట్ర మత్స్యకార కన్వీనర్సింహాచలం, గోడి నరసింహచ్చారి, శిష్టి కరణ సాధికార కమిటీ కన్వీనర్ అక్కు మహంతి రాజా, రాష్ట్ర శెట్టిబలి సాధికార కమిటీ డైరెక్టర్ బొక్క సూరిబాబు సాధికార సమితి సభ్యులు 500 మంది బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





### ఉద్యోగులంటే జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఎందుకంత చులకన?: మిర్జా మాజేద్ రజా



అమరావతి చైతన్యరథం: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను జగన్ రెడ్డి ప్రభుత్వం చాలా చులకగా చూస్తోందని టిడిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మిర్జా మాజేద్ రజా పేర్కొన్నారు."తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన 43 శాతం పిఆర్సిని 23%కు తగ్గించారు. ఐ.ఆర్.27% కన్నా తక్కువ పిఆర్సి ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. సిపిఎస్ హామీపై మాట తప్పి మడమ తిప్పాడు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని మోసం చేశాడు. ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20వేల కోట్లు బకాయిలు చెల్లించాలి. ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేని అసమర్థ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. 2014 విభజన సమయంలో రూ.22 వేల కోట్లు రెవెన్యూ లోటు ఉన్నప్పటికీ చంద్రబాబునాయుడు 43శాతం ఫిట్మెంట్ 16 నెలల అరియర్స్ రూ.4వేల కోట్లు ఇచ్చారు. దేశంలో ఎక్కడైనా వేతన సవరణ అమలు చేస్తే ఉద్యోగులకు ఇచ్చే వేతనాలు, పెన్షన్లు పెరుగుతాయి. కానీ జగన్ పాలనలో మాత్రం అవి రివర్స్ అయ్యాయి. రెగ్యులర్ ఉద్యోగులు, పెన్షనర్లు, అవుట్సోర్సింగ్ ,కాంట్రాక్టు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.30 వేల కోట్లు బకాయిలు చెల్లించాలి. ఎన్జీవోల ఇళ్ల స్థలాలు దస్త్రాలు ఇంతవరకు క్లియర్ చేయలేదు. ఎమ్మెల్యేలు, మంత్రులు సలహాదారులకు ఒకటో తారీఖునే టంచనుగా జీతాలు చెల్లిస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులకు మాత్రం చెల్లించటం లేదు. పైగా జగన్ వందిమాగాధి అధికారులను ఉద్యోగులను వేధిస్తూ వారిని అడుగడుగున అవమానిస్తున్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యలు దిగారు. ఉపాధ్యాయులు నిద్రపోవటానికి స్కూళ్లకు వెళ్తున్నారని జగన్ రెడ్డి వందిమాగాధి ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలో ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని ఏకైక అసమర్థ ప్రభుత్వం జగన్ ప్రభుత్వం ఏపీ ప్రభుత్వం. ఉద్యోగులు సంఘం ఏపీజేఈఏ తమ జీవితాలు సకాలంలో చెల్లించేలా కొత్త చట్టం తేవాలని గవర్నర్‌ను కలిస్తే ఉద్యోగులపై కక్ష కట్టిన జగన్ వారిని వేధించటం మొదలుపెట్టారు. ఇప్పటికైనా జగన్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి" అని స్టేట్ టీడీపీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మిర్జా మాజేద్ రజా డిమాండ్ చేశారు.

## జగన్ రెడ్డి వైఖరితో ఏపీకి తీరని నష్టం: సోమిరెడ్డి

### - అఖిలపక్ష సదస్సుకు సంబంధించిన పోస్టర్ల ఆవిష్కరణ -



నెల్లూరు చైతన్యరథం: కృష్ణా జలాల విషయంలో సిఎం జగన్‌రెడ్డి వైఖరి ఏపీకి తీరని నష్టం కల్గించేలా ఉందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం కడపలో నిర్వహించనున్న కృష్ణా జలాలపై అఖిలపక్ష సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం నెల్లూరులో సోమిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల పున:పంపిణీని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయగా దాన్ని అడ్డుకోవడంలో జగన్‌రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. జగన్ రెడ్డి తన అక్రమ కేసుల నుండి బయటపడేందుకు, తన ఆస్తులను కాపాడుకునేందుకు కృష్ణా జలాలపై ఏపీకి ఉన్న హక్కులను తాకట్టు పెట్టేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జగన్ రెడ్డి అవలంభిస్తున్న వైఖరితో ఏపీకి ప్రధానంగా రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు భారీగా నష్టపోతున్నాయన్నారు. రైతులు, రైతు సంఘాల నేతలు, మేధావులు రాజకీయాలకు అతీతంగా కడప సదస్సులో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి షానవాజ్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, సయ్యద్ సిరాజ్, గోపాల్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కోసం క్రైస్తవ సంఘాలు ప్రత్యేక ప్రార్థనలు

### - ఫాస్టర్ల నిరసన ర్యాలీ






గుంటూరు చైతన్యరథం: అక్రమ అరెస్ట్ నుండి చంద్రబాబు త్వరగా విడుదల అవ్వాలని, ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ గుంటూరు లాడ్జి సెంటర్‌లో గల నార్త్ ప్యారిష్ చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నార్త్ ప్యారిస్ చర్చి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల రిబ్బన్‌లతో, ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్ట్ నుండి విడుదల అవ్వాలని, చంద్రబాబుకు ధైర్యం, మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, త్వరగా ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టాలని గుంటూరులోని నార్త్ ప్యారీష్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశామన్నారు. ఈ కార్యక్రమం క్రిస్టియన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని నేతృత్వంలో జరగగా టిడిపి నేతలు పిల్లి మాణిక్య రావు, కనపర్తి శ్రీనివాసరావు, కూచిపూడి విజయమ్మ, సొపాటి రత్నం, దాసరి జ్యోతి,దాసరి రమణ, బోరుగడ్డ వెంకట్రావు, నీలం సుసేన్ దేవ కుమార్,పిడతల దేవదానం బాబు, కరంకి అనిల్, బలరాం, లింగం గుంట్ల సల్మాన్ రాజు, బత్తుల లెనిన్, పాములపాటి శ్రీను, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తులకు వ్యవస్థలు దాసోహం అయితే ఇక రాజ్యాంగం ఎందుకు?

ఏ తప్పు చెయ్యని మాజీముఖ్యమంత్రి చంద్రబాబును ఇంకా ఎన్నాళ్లు జైలులో ఉంచుతారని ఆంధ్ర ప్రదేశ్ ప్రజలే కాదు ప్రపంచ ప్రజల నోటి నుంచి వినిపిస్తున్న ప్రశ్న. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంకెపుడు బయటకు వస్తారు? ఇంకెన్నాళ్లు ఆయనను జైలులో ఉంచుతారని ప్రజలు,ప్రముఖులు ప్రశ్నిస్తున్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థలో నిధుల దుర్వి నియోగం జరిగిందన్న ఆరోపణలపై చంద్రబాబును జైలుకు పంపి 40 రోజులు అవుతుంది.తాదూ బొంగ రం లేని, పనికి మాలిన కేసులో ఆయనను అన్యాయం గా ఇరికించారన్న భావనతో వున్నారు ప్రజలు, న్యాయ వ్యవస్థలో కూడా ఏ తప్పు చెయ్యక పోయినా ఆయన కు ఉపశమనం లభించడంలో జాప్యం జరుగుతూ ఉండటంపై ప్రతి ఒక్కరు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డిని సీబీఐ అరెస్టు చేయకుండా అడ్డుపడిన న్యాయస్థానాలు, చంద్ర బాబు విషయంలో అధారాలు లేకపోయినా రాజకీయ కక్షతో జైలుకు పంపిన చంద్రబాబుకి విముక్తి కల్పిం చక పోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లిక్కర్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కవితను ఆ మధ్య 3సార్లు విచారణకు పిలిచారు. రెండు నెలల పాటు సర్వోన్నత న్యాయస్థానమే వెసులు బాటు కల్పించినప్పుడు చంద్రబాబు విషయంలో మరో విధంగా జరగడంలో ఆంతర్యం ఏమిటి? చంద్రబాబు అరెస్టు న్యాయవ్యవస్థలో వున్నలోపాలను బయట పెట్టింది. వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డికి బెయిల్ ఎలా దొరికింది? కోడి కత్తి కేసులో నిందితుడు అయిదేళ్లుగా జైలులో ఎందుకు మగ్గుతు న్నాడు? తన డ్రైవర్‌ను హత్యచేసి శవాన్ని డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకు ఎలా బెయిల్ వచ్చింది? అదే న్యాయం కోడికత్తి నిందితుడు శ్రీనివాస్ కి ఎందుకు దక్కలేదు. అర్ణబ్ గోస్వామిని అరెస్టు చేస్తే సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ ఒక్క రోజు జైలు లో వున్నా అతని స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు హరించినట్లే అని అతనిని వెంటనే బెయిల్‌పై విడుదల చేసారు. అధికార పార్టీ వారు హత్యలు చేసినా బెయిల్ వస్తుంది. కానీ ఏ నేరం చెయ్య కుండా, ఏ ఆధారం చూపకుండా 14 సంవత్స రాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుని 40 రోజులుగా బంధించ గలిగే వ్యవస్థలో జీవిస్తున్నందుకు మనం సిగ్గుపడాలి. అర్ణబ్ గోస్వామికి దక్కిన సత్వర న్యాయం 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసి న చంద్రబాబు దక్కలేదంటే వ్యవస్థలను ఎంత మ్యానేజ్ చేస్తున్నారో అర్ధం అవుతుంది.చట్టం ముందు అందరు సమానులే అయినప్పుడు కొందరికి న్యాయం సత్వరం దొరకడం,మరికొందరు విషయంలో ఆలస్యం ఎందుకు అవుతుంది? వేలకోట్ల దోపిడీ చేసి,డజన్ల కొద్దీ చార్జి షీట్లు వెయ్యబడి పదేళ్లుగా బెయిల్ పై వున్నా సాకులు మీద సాకులు చెబుతూ వాయిదాలకు కనీసం వెళ్లకుం డా తప్పించుకు తిరుగుతున్నా చట్టాలు వారికి ఎందుకు వర్తించవు అంటున్నారు ప్రజలు. నిందితులు, సాక్షుల తో అంతా నిజమే చెబుతామని న్యాయస్థానంలో ప్రమా ణం చేయిస్తారు కదా, న్యాయమూర్తులు ఆయా కేసుల లో కూడా న్యాయమైన తీర్పునే ఇస్తామని ప్రమాణం చేయాలని ప్రజలు అభిప్రాయ పడటం అంటే న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం సడలుతుంది అనడానికి ఇంతకన్నా ఏమి నిదర్శనం కావాలి.

14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 15 సంవత్స రాలు ప్రతి పక్షనాయకుడుగా, 45 ఏళ్ళ రాజకీయ చరిత్ర వున్న చంద్రబాబు స్థాయి వ్యక్తికి కూడా సత్వర న్యాయం జరగక పోవడం, స్కిల్ కేసులో చంద్రబాబు పాత్రపై ఆధారాలు సేకరించాల్సి ఉందని సీఐడీ చెబు తున్నప్పటికీ ఆయనను రిమాండ్‌కు పంపడం వంటివి న్యాయ వ్యవస్థలోని లోపాలకు అద్దం పడుతున్నాయి. దర్యాప్తు సంస్థ ప్రాథమిక అధారాలు సేకరించకపో యినా ఈ కేసులో చంద్రబాబు 40 రోజులుగా జైలుకే పరిమితం కావాల్సి రావడం అత్యంత బాధాకరం. ప్రస్తుత పరిస్థితులలో చంద్రబాబు బయటకు రావడా నికి ఇంకెంత సమయం పడుతుందో తెలియదు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై ఉన్న అవినీతి కేసులతో పోల్చితే ఇది ఎంత అని ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రూ.43 వేల కోట్ల రూపాయల వరకు ప్రజాధనాన్ని దోపిడీ చేశారని సీబీఐ విచారణలో వెల్లడి అయింది. ఈ కేసుల్లో 11 సీబీఐ చార్జి షీట్లు, ఈడీ 6 చార్జి షీట్లు వేసి పదహారు నెలల పాటు జగన్ రెడ్డిని జైలులో ఉంచారు. ఆ తర్వాత బెయిలుపై విడుదలై పదేళ్లుగా బెయిల్ పై వుంటూ ఆయన ప్రస్తుతం ముఖ్యమంత్రిగా కూడా ఉన్నారు. స్కిల్ కేసులో చంద్రబాబు బయట ఉంటే ఆయన సహ నిందితులను ప్రభావితం చేస్తారని చెప్పి సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. మరి అధికారంలో లేని వ్యక్తి సహ నిందితులు లేదా సాక్షులను ప్రభావితం చేస్తారనుకుంటే, ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ రెడ్డి తనపై ఉన్న కేసులలో సహ నిందితులను, సాక్షులను ప్రభావితం చేయరా? సాక్షులను ప్రభావితం చేసే శక్తి అధికారంలో ఉన్న వారికే ఉంటుందని న్యాయస్థానాల కు తెలియదా? జగన్ రెడ్డి బొక్కింది గాలికి పోయే ప్యాల పిండి కాదని, రూ.43 వేల కోట్ల ప్రజాధనం అని దర్యాప్తు సంస్థలకు తెలియదా? జగన్ రెడ్డి బెయిలు రద్దు చేయాలని సీబీఐ ఎందుకు కోరడం లేదు. ఇంత మొత్తం డబ్బు దొడ్డి దారిన చంద్రబాబుకు చేరిందని జీఎస్టీ కానీ, ఫోరెన్సిక్ ఆడిట్ కానీ, సీఐడీ అధికారులు కానీ నిర్ధారించలేక పొయ్యారు. జగన్మో హన్ రెడ్డి విషయంలో అలా కాదు. ఆయన నెలకొల్పిన కంపెనీలలోకి ఎక్కడెక్కడి నుంచి నిధులు వచ్చి పడ్డాయో, ఆ నిధులు సమకూర్చిన వారికి ప్రభుత్వ పరంగా జరిగిన మేళ్లు ఏమిటో కూడా సీబీఐ దాఖలు చేసిన చార్జిషీట్లు చూస్తే తెలుస్తుంది. స్కిల్ కేసులో అలాంటి నిర్ధారణ ఏది జరగకపోయినా చంద్రబాబుని అరెస్టు చేసి జైలుకు పంపారు.కావునా వ్యవస్థలను ఎవరు ఎలా మేనేజ్ చేశారో, చేస్తున్నారో ఇప్పుడు ప్రజలు అర్ధం చేసుకోవాలి.

కట్టు కథలతో స్కిల్ కేసులో అధారాలు లేకుండా చంద్రబాబును మాత్రం జైలుకు పంపించేశారు. సీఐడీ అధికారులు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో అంకెలు ఒక్కోచోట, ఒక్కోలా ఉండటం ఏమిటని ఏసీబీ న్యాయ స్థానం కూడా ప్రశ్నించలేదు. నిధులు విడుదల చేయా లని చంద్రబాబు చెప్పారు కనుక ఆయన దోషి అని అంటున్నారు. ప్రజాప్రతినిధులపై అవినీతి ఆరోపణలు వచ్చిన ఆ కేసులలో విచారణ ఏడాదిలోగా పూర్తిచేయా లని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కానీ సుప్రీం కోటు ఆదేశాలకు దిక్కు లేకుండా పోయింది. సుప్రీం కోర్టు అదేశాలతో జగన్ అవినీతి పై సీబీఐ విచారణ జరుగుతుంది. న్యాయస్థానాల అదేశాలతో విచారణ జరుగుతున్న కేసులకు కూడా దిక్కులేకుండా పోయింది. జగన్ రెడ్డి బెయిల్‌పై విడుదలై పదేళ్లు దాటినా ఆయన పై దాఖలైన చార్జిషీట్లు విచారణకు నోచుకోవడం లేదు. ఈ కేసులు ఎప్పుడు తేలుతాయో కూడా ఎవరికీ తెలియదు. తనపై అన్యాయంగా కేసులు పెట్టారని, తాను అధికారంలో లేకపోయినా అవినీతి చేశాననడం ఏమిటని జగన్ రెడ్డి బుకాయిస్తున్నారు. ఆయన నిర్దోషి అని స్పష్టం కావాలన్నా కేసులు విచారణకు నోచుకో వాలి. ఈ కేసులు ఎప్పుడు విచారణకు వస్తాయో కూడా ఎవరికీ తెలియదు. ఈ పరిస్థితులను గమనిస్తున్న ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఎలా ఉంటుంది? తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి తన వ్యాపార సామ్రాజ్యాన్ని ఎంతగా విస్తరించు కున్నారో అందరికీ తెలిసిందే.

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేయించినట్లు జగన్‌రెడ్డి సంబర పడుతుండ వచ్చు. కానీ చంద్రబాబును అరెస్టు చేసిన తరువాత వైసిపి ని పాతి పెట్టే గొయ్యి మరింత లోతుకు పోయిన విషయం జగన్ గుర్తించాలి. నిజానికి తప్పు చేయ కుండా అన్యా యంగా అయనను జైలుకు పంపిన తర్వాత ప్రజల్లో అయన పరపతి మరింత పెరిగింది. ప్రతిపక్ష నాయకు డిగా మాత్రమే కాదు-ముఖ్య మంత్రిగా ఆయన చేసిన సేవలు మరువలేవని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఆయనను ఎంత ఎక్కువ కాలం జైల్లో ఉంచితే ప్రజల్లో సానుభూతి అంతలా పెరుగు తూనే ఉంటుంది. 73 ఏళ్ల వయసులో చంద్రబాబుని జైల్లో పెట్టడాన్ని ప్రపంచం అంతా గర్హిస్తున్నది. గర్హిస్తోంది. పగ, ప్రతీ కారంతో చంద్రబాబును జగన్ రెడ్డి అరెస్టు చేయించా రని, వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబు బయటికి రాకుండా జైలులోనే ఉంచుతున్నారని ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలూ బలంగా నమ్ముతున్నారు.కావునా వ్యక్తులకు వ్యవస్థలు దాసోహం అయి మేనేజ్ అయితే దోషులు నిర్దోషులుగా,నిర్దోషులు దోషులు మారుతుంటే ఇక రాజ్యాంగ వ్యవస్థలు ఎందుకు?

## రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా నడుచుకుంటున్న సీఎం జగన్

- భువనేశ్వరమ్మను కలవకూడదంటూ నోటీసులివ్వడం హక్కుల ఉల్లంఘన కాదా..?
- ప్రాథమిక హక్కులను కాలరాస్తున్న వైకాపాకు గుణపాఠం తప్పదు
- టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహా యాదవ్



తిరుపతి చైతన్యరథం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధం గా నడుచుకోవడం ఆయన నియంతృత్వ పోకడల కు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్ల మెంటు అధ్యక్షులు నరసింహా యాదవ్ వ్యాఖ్యానించా రు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరమ్మను కలవ కూడదంటూ వైసీపీ సర్కార్ నోటీసులవ్వడాన్ని మంగళవారం ఆయన, టిడిపి తిరుపతి పార్లమెంటు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఖండించారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా వేదిక కూల్చివేత నుంచి సీఎం జగన్ రివర్స్ పాలనకు శ్రీకారం చుట్టి, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్నారని విమర్శించారు. అంతటితో అగని జగన్..,ప్రాథమిక హక్కులను కాలరాస్తూ.., ప్రతిపక్షాల గొంతుకను నొక్కితే ప్రయత్నం చేయడం అయన దిగజారుడు రాజకీయాలకు అద్దం పడుతుందని దుయ్యబట్టారు. ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడంతో పాటు ఆయన్ను జైల్లో తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం ధర్మమేనా? అని ప్రశ్నించారు. ఇక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డ జగన్మోహన్ రెడ్డి నైజాన్ని ప్రజలకు తెలియజేసేందుకు రాజమండ్రిలో ఉన్న నారా భువనేశ్వరమ్మను కలవకూడదంటూ నోటీసులు జారీ చేయడం రాజ్యాంగబద్ధమేనా..? అని ప్రశ్నించారు. ఈ పరిణామమే జగన్ రెడ్డి నియంతృత్వాన్ని బట్టబయలు చేస్తోందని ధ్వజమెత్తారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ..,రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా దెబ్బతీసిన సీఎం జగన్ రెడ్డికి చరమగీతం పాడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని నరసింహా యాదవ్ హెచ్చరించారు.

### బీసీలను అణచివేసేందుకే కొల్లు రవీంద్ర అరెస్ట్

బీసీలను అణచివేసేందుకే మాజీ మంత్రి కొల్లు రవీంద్రను అరెస్టు చేశారని నరసింహా యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల అణిచివేత ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే బీసీ నేతలను అక్రమంగా అరెస్టు చేయించి, వారిని నానా రకాలుగా ఇబ్బందులు పెట్టిన చరిత్ర జగన్ రెడ్డిది అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. బీసీల ఎదుగుదల చూసి ఏపీ సీఎం జగన్ ఓర్వలేక పోతున్నారని ఆరోపించారు. వైసీపీ విధానాలను చూసి బీసీలంతా తెలుగుదేశం పార్టీ వైపు నడుస్తున్నారని, చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని కోరుకుంటున్నారని నరసింహా యాదవ్ తెలియజేశారు.

## 1400 రోజులకు అమరావతి ఉద్యమం






ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ రైతులు చేస్తున్న ఉద్యమం 1400 రోజులకు చేరింది. ఈ సందర్భంగా తుళ్లూరు దీక్షా శిబిరం వద్ద రైతులు, మహిళలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అమరావతికి అంతా మంచే జరగాలని, చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని, ఆయనకు త్వరగా బెయిల్ రావాలని పూజలు, అభిషేకాలు నిర్వహిం చారు. సీఎం జగన్ ఎన్నిరకాలుగా ప్రయత్నించినా అమరా వతిని కదిలించలేరని రాజధాని రైతులు ధీమా వ్యక్తంచే శారు. ప్రజలను మధ్య పెట్టడానికే 3 రాజధానులంటూ పూటకో ప్రకటన చేస్తున్నారని మండిపడ్డారు.

అమరావతి రాజధానికి అన్యాయం చేస్తోన్న జగన్?కు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎలుగెత్తి చాటుతామని రాజధాని రైతుల ఐక్య కార్యాచరణ సమితి వెల్లడించింది. రాజధాని అమరావతి రైతుల ఉద్యమానికి 1400 రోజులైన సందర్భంగా విజయవాడ ఆటోనగర్?లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రైతుల ఐకాస కన్వీనర్ పువ్వాడ సుధాకర్, దళిత, మైనార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తమ భవిష్యత్తు కార్యాచరణను వారు వెల్లడించారు. అమరావతి రాజధానిని వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని.. రాజధానిగా అమరావతిని నిర్ణయించేటప్పుడు జగన్ ఏం చేశారని సుధాకర్ ప్రశ్నించారు. విశాఖపట్నం వెళ్తానని సీఎం పదే పదే చెప్పడం ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడానికేనని సుధాకర్ ఆరోపించారు. భవిష్యత్తులో రైతుల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని.. ఒక్కో రైతు ఒక్కో సైనికుడై రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో తమ గళాన్ని వినిపిస్తారని చెప్పారు.

ఎన్నికలకు ముందు గడప గడపకు తిరిగి సీఎం జగన్ దాష్టీకాలను ప్రజలకు ఎలుగెత్తి చాటిచెబుతామని చెప్పారు. ఇప్పటివరకు 1475 మంది రైతులు, మహిళలపై కేసులు నమోదు చేశారని.. మూడు రాజధానులంటూ 270 మంది రైతుల్ని పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆరోపించారు. అమరుల ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని.. ఎన్ని కేసులు పెట్టినా రైతుల ఆత్మవిశ్వాసాన్ని వైసీపీ ప్రభుత్వం దెబ్బతీయలేదని సుధాకర్ స్పష్టం చేశారు. రాజధానిలో దళితులు, మైనార్టీలకు జరుగుతున్న అన్యాయంపై ఆ ప్రతినిధులు గళం విప్పారు.

ప్రతి మీటింగ్‌లో నా ఎస్సీ, నా ఎస్టీ అనే ముఖ్యమంత్రి.. అమరావతిలోని దళితులను ఎందుకు పట్టించుకోవడం లేదని దళిత మహిళా ఐకాస కన్వీనర్ స్వర్ణలత ప్రశ్నించారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్.. ఇప్పుడు కులాలు, మతాల మధ్య గొడవలు పెడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు విశాఖ వెళ్లి ప్రపంచ స్థాయి నగరాన్ని చేస్తానంటున్న ముఖ్యమంత్రి జగన్.. నాలుగున్నరేళ్లు అమరావతిలో ఉండి దీనిని ఎందుకు అభివృద్ధి చేయలేదని నిలదీశారు. జగన్ మోహన్ రెడ్డి ఎక్కడ అడుగుపెట్టినా అక్కడ అభివృద్ధి పాతాళానికి పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అధికారదాహంతో చంద్రబాబు పై తప్పుడు కేసులు

- రాష్ట్రంలో ఏ వర్గానికి చెందిన ప్రజలు సుఖసంతోషాలతో లేరు
- సామాన్యులను సర్వనాశనం చేసిన జగన్‌రెడ్డి
- మాజీమంత్రి గొల్లపల్లి



**మల్కిపురం (చైతన్యరథం):** అధికార దాహం తోనే చంద్రబాబుపై తప్పుడుకేసులు పెట్టారని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. లక్కవరం గ్రామం శ్రీరామ నగర్ లో శెట్టిబలిజ రామాలయం వద్ద మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహనరావు తో బాటు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొని చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు వివరాలను ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకు తెలియ జేస్తూ కరపత్రం పంచారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ అధికారంతో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అన్ని వనరులను దోచుకుని దేశంలోనే అత్యంత అవినీతి గల ప్రభుత్వంగా పేరు తెచ్చుకుందని గొల్లపల్లి అన్నారు. రాష్ట్రంలో ఏ వర్గానికి చెందిన ప్రజలు కూడా సుఖశాంతులతో లేరని అనేక రకమైన ఇబ్బందులతో ప్రజలు ఉన్నారని రాష్ట్రాన్ని దోచుకుంటూ అన్ని విధాల పూర్తి స్థాయి లో అవినీతి చేస్తూ సామాన్య ప్రజలను సర్వనా శనం చేశాడని మా గొల్లపల్లి అన్నారు. ఇటీవల చంద్రబాబు నాయుడు సభలకు వస్తున్న జనాన్ని చూసి తట్టుకోలేక జగన్మోహన్ రెడ్డి వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారం కోల్పోవడం ఖాయం అని గ్రహించిన జగన్ రెడ్డి చంద్రబాబు నాయుడు ని ఇదేవిధంగా వదిలేస్తే వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి మనుగడ ఉండదని, ఏది ఏమైనా చంద్రబాబుని తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టాలంటే దురుద్దేశంతో ఉద్దేశపూర్వకంగా ఏ విధమైనటు వంటి ఆధారాలు లేని తప్పుడు కేసులు బనాయి ంచి నీతివంతమైన నాయకుడు చంద్రబాబు ను చరసాలలో బంధించడం జరిగిందని, ఇది చాలా దుర్మార్గమైన చర్యని, రాష్ట్రంలో ప్రజలు గాని దేశంలో ప్రజలు గాని ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు ఏ ఒక్కరు జగన్ మోహన్ రెడ్డిని క్షమించడం లేదని అన్నారు. అన్ని వర్గాల నుండి చంద్రబాబు నాయుడుకిపూర్తిస్థాయిలో మద్దతు లభిస్తుందని రాబోయే రోజుల్లోనే చంద్రబాబు నాయుడుని రథసారథిగా ప్రజల ముందుకు రావడం ఖాయం సూర్యరావు అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కోట పుష్పకుమారి ఏసురత్నం, మంగెన భూదేవినాని, ముదునూరి లక్ష్మి ప్రసాద్ రాజు, ముదునూరి చినబాబు రాజు, చెల్లింగి సత్యనారాయణ, అడబాల సాయిబాబా, అడబాల యుగంధర్, రాపాక నవత్నం, చాగంటి స్వామి, కేతా శ్రీనివాస్, బోణం సాయిరాం, అల్లూరి మోహన్ రాజు, ముదునూరి ప్రసాద్ రాజు, బందెల పద్మ, ముప్పర్తి అలివేలు గంగా త్రివేణి, రాపాక అరుణ కుమారి, మటపర్తి లక్ష్మి, పనసా సుజాత, చెల్లింగి సీతా మహాలక్ష్మి,కేతా వెంకట లక్ష్మి, అడబాల రామాదేవి, చెల్లుబోయిన హెలీనా, కడలి దుర్గాదేవి, గుబ్బల నూకాలు, కట్టా భగవాన్ తదితరులు ఉన్నారు.

## న్యాయ పోరాటంలో ధర్మమే గెలుస్తుంది

- రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ కుమార్ గౌడ్

**గుంతకల్లు (చైతన్యరథం):** నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్ర గౌడ్ ఆదేశాలు మేరకు గుంతకల్లు పట్టణం లోని 37వ వార్డు నందు టీడీపీ శ్రేణులతో కలిసి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ కుమార్ గౌడ్ వార్డులో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించి జైలుకు పంపినవిధానాన్ని వివరించారు. పవన్ గౌడ్ మాట్లాడుతు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో చంద్రబాబు, లోకేష్ బాబు ఎండగడు తూన్న సభలకు వస్తున్న జనాధారణ స్పందన చూసి ఓర్వలేక అక్రమ కేసులు బనాయించారని, ఈ న్యాయ పోరాటంలో ధర్మమే గెలుస్తుందని ప్రజలకు అవగాహన కల్పించి, ఆయనకు మద్దతుగా 92612 92612 నెంబర్ కు మిస్ కాల్ ఇచ్చి, వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని తెలియజేశారు...

ఈ కార్యక్రమంలో విజయ్, ప్రభాకర్,రామకృష్ణ,సుధా, అశోక్,సాంబ, తన్వీర్, సునీల్, గోమ్స్,భూసి, శారదా, మరియమ్మ హనుమంతు, రామన్న చౌదరి, తలారి మస్తానప్ప,ఫజులు, వాల్మీకి రాము, నందిశ్వర్, మధు, చంద్రయ్య, నాగేష్,బికెన్ జగన్, రాంప్రసాద్, ప్రతాప్,మల్లేష్, అనిల్,ఎ త్రిస్వామి, భాస్కర్ మరియు 37వ వార్డు, గుంతకల్లు పట్టణం, మండలం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అరెస్టులు అప్రజాస్వామికం...

- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడుబండారు సత్యానందరావు



**కొత్తపేట (చైతన్యరథం):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం అధ్యక్షుడు కొల్లు రవీంద్రను అరెస్టు చేయడం, శాసన మండలి మాజీ ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యంను గృహ నిర్బంధంలో ఉంచడం అప్రజాస్వామిక చర్య అని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నారా భువనేశ్వరిని పరామర్శ చేయడానికి వెళుతున్న సందర్భంగా రవీంద్రని, రాజమండ్రి కేంద్ర కారాగారం ముట్టడికి పార్టీ ఇచ్చిన పిలుపును వమ్ము చేయడానికి పోలీసులు నేతలును అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. బీసీ నేతలును పథకం ప్రకారమే ప్రభుత్వం అణగదొక్కాలని చూస్తోందని, రాజ్యాంగ విలువలను తుంగలోకి తొక్కి అప్రజాస్వామిక విధానాలుతో పాలన చేస్తున్న వైసీపీ పార్టీకి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారన్నారు.

## భువనేశ్వరమ్మను విమర్శించే స్థాయి ప్రసన్నకు లేదు

- ప్రసన్న ఏమైనా రాజకీయ డాక్టరా బాబు హెల్త్ బులిటెన్ విడుదల చేయడానికి..
- జగన్ ప్రసన్న ఇద్దరూ ఒకే రకమైన దోపిడీ దారులు



**కోవూరు (చైతన్యరథం):** ప్రసన్న కుమార్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి నీ తిట్టిన తిట్లు జగన్ ఉంటే ప్రసన్నకు ఉరి వేస్తారు. ప్రతీ అడుగు ప్రజలకోసం కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాలెం 18 వ వార్డ్ పరిధిలో నిర్వహించి బాబుతో నేను కరపత్రాలను కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి పంపిణీ చేశారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న బాబు ఆరోగ్యం విషయం మీద రాజకీయ డాక్టర్ ప్రసన్న కుమార్ రెడ్డి హెల్త్ బులిటె న్ విడుదల చేయడం అనేక అనుమానాలకు దారి తీస్తోంది అని తెలిపారు. ముఖ్యంగా జైల్లో ఉన్న వసుతులు గురుంచి అయన చెప్పడం చూస్తుంటే గత ప్రభుత్వంలో 5 ఏళ్లు ప్రసన్న ఎక్కడ కనపడకుండా ఉన్న విషయం మీద అనుమానం వస్తుంది. ఏదైనా చేయరాని తప్పులు చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్నాడేమో అని అనుమానంగా ఉంది లేకుంటే జైల్లో ఉన్న వాతావరణం గురించి ఇంత చక్కగా ఎలా చెప్పగలరు అని ఎద్దేవా చేశారు. గతంలో రాజశేఖర్ రెడ్డిని ప్రసన్న కుమార్ రెడ్డి తిట్టిన తిట్లు కానీ జగన్ ఉంటే ప్రసన్న కుమార్ రెడ్డి ని ఉరి వేస్తాడు అని తెలిపారు. భువనేశ్వరమ్మని విమర్శించిన ప్రసన్న కుమార్ రెడ్డి తనకు రాజకీయ భిక్ష పెట్టిన అన్న ఎన్టీఆర్‌ని అవమానపరచడమే అవు తుంది తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే రకం ప్రసన్న అని ఘాటుగా వ్యాఖ్యానించారు. జగన్ మోహన్ రెడ్డి, ప్రసన్న కుమార్ రెడ్డి ఇద్దరూ తండ్రి మరణాలను అడ్డు పెట్టుకుని ఎదిగిన నాయకులే అని, ఆయన రాష్ట్రాన్ని దోచుకుంటే ఈయన 30 ఏళ్లుగా నియోజకవర్గాన్ని దోచుకుంటున్నారని తెలిపారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఒకే ఒక్కటి గుర్తుపెట్టుకోవాలి.. రాబోయేది టీడీపీ అని ప్రసన్న కుమార్ రెడ్డిని ఊచలు లెక్క పెట్టించడం ఖాయం అని తెలిపారు.

## 35వ రోజు నిరాహారదీక్షలో పాల్గొన్న 5 గ్రామాల టీడీపీ నాయకులు



- దీక్షకు సంఘీభావం తెలిపిన ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

**డోన్ (చైతన్యరథం):** నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కి నిరసనగా బాబు తో "మేము సైతం" అంటూ డోన్ లో 35వ రోజు డోన్ మండలం, తాదురు , కోత్రాయి, గుండాల , బి.రామదుర్గం, ఎద్దుపెంట గ్రామ టీడీపీ నాయకులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమం డోన్ మండలం టీడీపీ అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు అధ్యక్షతన ముఖ్య అతిథిలుగాడోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి డోన్ నియోజక వర్గ టీడీపీ అబ్జర్వర్ కమతం కాటమయ్య, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ హాజరై దీక్షలో కూర్చున్నా వారికి సంఘీభావం తెలిపారు.

## టీడీపీలోకి చేరిన వీరాపురం వైసీపీ నాయకులు

- పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గుండుమల తిప్పేస్వామి



**మడకశిర (చైతన్యరథం):** నియోజకవర్గం వైసీపీలో గత నెలరోజులుగా జరుగుతున్న పరిణామాలు వైసీపీ నాయకులకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. ఎమ్మెల్యే సొంత మండలమైన అమరపురం పంచాయతీ వీరాపురంలో వైసీపీ పార్టీకి చెందిన గోవిందు, శివకుమార్, శశికుమార్, చందు, చిరంజీవి, మోహన్, రామకృష్ణ,శ్రీనివాస్, వీరేశ్,శ్రీరామప్ప వీరితో పాటు 40 కుటుంబాలు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో పసుపు కండువా కప్పుకున్నారు. వాళ్ళను టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. మడకశిర నియోజకవర్గంలో వైసీపీ కి గట్టి షాకేనని.. రానున్న 2024 ఎన్నికల్లో సూర్యుడు తూర్పు దిక్కున ఉదయిస్తాడాని ఎంత ఖచ్చితంగా చెబుతామో అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు కూడా ముఖ్యమంత్రి అవ్వడం అంతే ఖచ్చితం అని తెలిపారు. అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలో గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో గత నెల రోజుల నుంచి వందలాది మంది భారీగానే చేరికలు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి సత్యసాయి జిల్లా కార్యదర్శి మాజీ జెడ్పిటిసి నరసింహ మూర్తి అమలాపురం మండలం కన్వీనర్ గణేష్ మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, పంచాయతీ అధ్యక్షుడు నాగరాజు,మండల ఎస్సీ అధ్యక్షుడు చెన్నప్ప, మాజీ డీలర్ రఘు,సీనియర్ నాయకులు రమేష్, దేవరాజు, రంగనాథ్, శివ, శివకుమార్ భరత్, బద్రి,తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా పుట్టినరోజు వేడుకలు రద్దు చేసుకున్న జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట (చైతన్య రథం) :** రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అక్టోబర్ 18 వ తేదీ బుధవారం జరగవలసిన ఆయన పుట్టినరోజు వేడుకలను రద్దు చేసినట్టు జగ్గం పేట నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. ఈ వైసీపీ ప్రభుత్వం చంద్రబాబును 40 రోజులుగా జైల్లో అక్రమంగా నిర్బంధించిన ందుకు నిరసనగా బుధవారం నాడు పుట్టినరోజుకు సంబంధించి ఎక్కడ ఏ వేడుకలు నిర్వహించవద్దని సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన విజనరీ నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సత్య శీలుడుగా విడుదల అవ్వాలని చంద్రబాబుకి, నెహ్రూకి ఆయురా రోగ్యాలు ప్రసాదించాలని దేవాలయాల్లో, చర్చల్లో మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించమని అదేవిధంగా పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమంలో పాల్గొనాలని ఎవరు కూడా జ్యోతుల నెహ్రూ వద్దకు వద్దని పార్టీ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు.

## ప్రతిఏటా పంట నష్టాలు

# రైతులకు కోలుకోలేని కష్టాలు : కాలవ



రాయదుర్గం (చైతన్యరథం): అనంతపురం జిల్లాలో వేరుశెనగ రైతులు వరుస పంట నష్టాలతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం ఆయన రాయదుర్గం మండలం ఆవులదట్ల, జుంజురాంపల్లి గ్రామాల్లో ఎండిపోయిన వేరుశెనగ పొలాలను టీడీపీ నాయకులు, రైతులతో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రతి సంవత్సరం రైతు పంటలు పెట్టడం, వర్షాలు లేక ఎండిపోవడం పరిపాటిగా మారిందన్నారు. వర్షాలు సక్రమంగా కురవక పంట పెట్టుబడుల రూపంలోనే జిల్లా వ్యాప్తంగా సుమారు రూ. 800కోట్ల రూపాయలు రైతులు నష్టపోయాం న్నారు. గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుమారు 10లక్షల ఎకరాల్లో వేరుశెనగ సాగయ్యేద న్నారు. విభజిత అనంతపురం జిల్లాలో వేరుశెనగ సాధారణ విస్తీర్ణం 5.77 లక్షల ఎకరాలైతే ఈ ఏడాది ఖరీఫ్ లో 3.05 లక్షల ఎకరాల్లో మాత్రమే పంట సాగయ్యిందన్నారు. ప్రతి సంవత్సరం వేరుశెనగ విస్తీర్ణం తగ్గుతూ వస్తోందన్నారు. ప్రభుత్వ సహాయం లేక రైతులు పంటను పండించలేమని ఆందోళన చెందుతున్నారన్నారు. ఒక్క అనంతపురం జిల్లాలోనే గత ఏడాదికి, ఈ ఏడాదికి విస్తీర్ణంలో 2లక్షల ఎకరాల వ్యత్యాసం ఉందన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు భరోసా కల్పించడానికి వైసీపీ ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు రావడం లేదన్నారు. పాలకుల్లో చిత్తశుద్ధి, రైతుల పట్ల శ్రద్ధ లేకపోవడం వల్ల ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందన్నారు. సి.ఎం జగన్ వేరుశెనగ రైతులను ఆదుకుంటానని ఎందుకు హామీ ఇవ్వడం లేదని కాలవ ప్రశ్నించారు.

రైతులు ధనుంజయ్య, తిప్పేస్వామి మాట్లాడుతూ.. తమ వేరుశెనగ పంటలు పూర్తిగా ఎండిపోయాయని కాలవతో ఆవేదన వ్యక్తం చేశారు. 2018లో ఖరీఫ్ లో పంటలు నష్టపోతే ఇంతవరకు తమకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించలేదని ఆందోళన చెందారు. పంటలు ఎండిపోయి తీవ్ర నష్టంలో ఉన్న తమకు బాసటగా నిలవడానికి ఎవరూ ముందుకు రావడం లేదని కాలవతో మొరపెట్టుకున్నారు. రైతులు ప్రతి ఏటా పంట నష్టాలతో ఆర్థికంగా చితికిపోతుంటే, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఏ మాత్రం పట్టించుకోవడం లేదని కాలవ విమర్శించారు. కనీసం ఎండిపోయిన వేరుశెనగ పంటను కూడా పరిశీలించపోవడం "కాపు" బాధ్యతారాహిత్యమన్నారు. ఇప్పటికైనా సి.ఎం జగన్మోహన్ రెడ్డి మొద్దు నిద్ర లేచి, రైతు సంక్షేమం, బాగు కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, జిల్లా రైతు ఉపాధ్యక్షుడు కాటా వెంకటేశులు, ఆవులదట్ల సర్పంచ్ వన్నూరుస్వామి, జుంజురాంపల్లి సర్పంచ్ వన్నూరుస్వామి, ప్రసాద్, జుంజురాంపల్లి వీరేశ్, గిరిధర్ నాయుడు,కెపి దొడ్డి నాగరాజు, కదిరంపల్లి సోము, మాజీ ఎంపిటిసి రమేష్, మాజీ సర్పంచ్ అంజనేయులు, తిప్పేస్వామి నాయక్, రామంజి నేయులు, గురుమూర్తి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు క్షేమం కోసం ఆలయంలో శ్రీరాం తాతయ్య నిద్ర దీక్ష

జగ్గయ్యపేట (చైతన్యరథం) : నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని, క్షేమంగా బయటకు రావాలని జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామంలో ఉన్న శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో సోమవారం రాత్రి నియోజకవర్గ ఇంచార్జీ,తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం తాతయ్య నిద్ర చేశారు.

ఆయన కటిక నేలపై కఠోరంగా దీక్షా నిద్ర చేశారు. ,అనంతరం ఉదయం పవిత్ర స్థానాలు ఆచరించి స్వామివారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే సందర్భంలో శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కుమారుడు కృష్ణ పవన్, గంద్రాయి గ్రామ లీడర్ పల్లిబోయిన నాగరాజు పొర్లు దండాలు పెడుతూ ప్రదక్షిణలు చేశారు. ఈకార్యక్రమంలో తెదేపా శ్రేణులు మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారి సత్యనారాయణ ప్రసాద్,నూకల.కుమార్ రాజా, వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, తోట నాగమల్లేశ్వరరావు, జొన్నలగడ్డ.రాధా కృష్ణమూర్తి, కన్నా జానకిరామయ్య, గేల్లా వైకుంఠేశ్వరరావు,చెరుకూరి హైమారావు ,సాంబశివరావు, చెన్నా బాలకృష్ణ, చావా నాగేశ్వరరావు, బొల్లా వెంకటేశ్వరరావు, ఇన్నమూరి రమేష్, అడుసుమిల్లి ప్రభాకర్, నాగరాజు, జగ్జీవన్, పెంటల శ్రీనివాసరావు, కట్ట నవీన్, కేడీ ఆర్, కాలం సాహెబ్ , వాచ్చా , పెద్దాపురం వేణు, ఈమన చిట్టి ,ఖంభంపాటి మోహ న్ రావు మరియు జయంతిపురం బండిపాలెం వేదాద్రి గ్రామ తెదేపా నాయకులు పాల్గొన్నారు.



## చంద్రబాబు కస్టడీపై మనోవేదనతో చిరు వ్యాపారి మృతి



తిరువూరు (చైతన్యరథం) : చంద్రబాబు జైలులో వున్నారు, బయటకు రానివ్వడం లేదు అని తీవ్ర మనోవేదనతో, చిరు బడ్డి కొట్టు నడుపుతూ కాకర్ల లో జీవనం సాగిస్తున్న విశ్వనాధం హఠాత్ మరణం పొందారు. సమాచారం తెలుసుకున్న, నియోజకవర్గ ఇంఛార్జి శావల దేవదత్, విశ్వనాధం ఇంటికి వెళ్ళి, భౌతికకాయానికి నివాళులు అర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, అలాగే వారి కుటుంబానికి దేవుడు ధైర్యాన్ని కలగజేయాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దేవదత్‌తో పాటుగా సీనియర్ నాయకులు సుంకర కృష్ణ మోహన్, కాకర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు.

## భువనేశ్వరిపై నారాయణస్వామి చేసిన వ్యాఖ్యలను తీవ్రం ఖండిస్తున్నాం

- తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి



విజయవాడ (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని) కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలుగు మహిళ ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, నారా భువనేశ్వరి మీద చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. నారాయణ స్వామి, భువనేశ్వరి మీద అవాకులు చవాకులు పేలుతున్నారని, నారా భువనేశ్వరి ద్వారా చంద్రబాబు నాయుడుకి ప్రాణహాని ఉందని ఆయన మాట్లాడటం చూస్తుంటే ఆయన పిచ్చి పట్టి మాట్లాడుతున్నట్టుగా అర్థమవుతుందని ఆమె అన్నారు. చంద్రబాబు నాయుదుని భువనేశ్వరి అంత మందించాలని ప్రయత్నం చేస్తున్నారని ఆయన తినే ఆహారంలో ఏదో కలిపి పెట్టే ప్రయత్నం జరుగుతుందని ఆయన మాట్లాడటం చూస్తుంటే ఆయన కుటుంబంలో కూడా ఆయన ఇంట్లో ఉన్న మహిళలు ఈయనపై ఆ ప్రయోగం చేసి అన్నట్టు భావించాల్సి వస్తుందని ఈ విషయాన్ని నారాయణస్వామి గుర్తుపెట్టుకోవాలని అ హెచ్చరించారు. ఇటువంటి మాటలు ఇటువంటి వ్యాఖ్యలు మీ భార్య పైన మీ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యుల పైన చేస్తే ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోమని ఎదుటి వ్యక్తులను మహిళలను గౌరవించడం నారాయణస్వామి నేర్చుకోవాలని ఆమె అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వ హయాంలో మంత్రులు ఎమ్మెల్యేలు మహిళలపై కుటుంబంలో ఉన్నటువంటి విషయాలపై బురద జల్లటం మరకలు అంటించడం లేనిపోని ఆరోపణలు చేయటం పరిపాటిగా మారిపోయిందని ఆమె అన్నారు. జగన్మోహన్ రెడ్డికి జగన్ మోహన్ రెడ్డి మంత్రి వర్గానికి ప్రజా సమస్యలు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి లేదని ఎంతసేపటికి ఎవరిమీద బురద జల్లుదాం ఏ ఇంట్లో మహిళలని వీధుల్లోకి లాగుదాం లేనిపోని ఆరోపణలు ఎవరి మీద చేద్దాం అనేటువంటి దురద తప్ప ప్రజా పాలనపై ఏమాత్రం చిత్తశుద్ధి లేని ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వాన్ని ఆమె అన్నారు.

పోసాని కృష్ణ మురళి నారాయణస్వామి లాంటివాళ్ళు ఎంతమంది వచ్చినా ఈ సైకో పాలనకు వ్యతిరేకంగా భువనేశ్వరితో పాటు తెలుగు మహిళలందరూ పోరాడతారని బాబు కి మద్దతుగా నిలబడతారని ఆవిడ తెలియజేశారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి కాలం చెల్లిందని, నిర్బంధాలను ప్రయోగించి, భువనేశ్వరిని సైతం పరామర్శించకూడదని నిబంధనలు తీసుకొచ్చిన ఈ సైకో జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రం నుంచి ఖచ్చితంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరు తరిమికొడతారని ఆవిడ హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగు మహిళ పార్లమెంట్ కార్యదర్శి మాదల సత్య, తెలుగు మహిళా నాయకులు ఆర్ సరోజిని, శివలక్ష్మి, దుర్గా భవాని, శ్రీవిద్య, శోభారాణి తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీసీ నేతలను వేధిస్తున్న జగన్ రెడ్డి : కాగిత




పెడన (చైతన్యరథం) : చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టుకునిరసనగా పెడన నియోజ కవర్గం బంటుమిల్లి మండలం నాగన్న చెరువు గ్రామంలో నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి శ్రీ కాగిత కృష్ణప్రసాద్ ఇంటింటికి వెళ్లి బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాగిత మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం బిసి నాయకులు, కార్యకర్తలును ఇబ్బందికి గురి చేస్తూ అక్రమ కేసు లు పెట్టి వేధిస్తున్నారని కాగిత అన్నారు. ఈ కార్య క్రమంలో బొర్రా కాశీ, రేవు గోపాలకృష్ణ,కామన సుబ్బారావు, బాలాజీ,దుప్పాల వెంకటశ్వరావు,రేవు శ్రీను,మోహనరావు,కుమార్,తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వంశధార నదిలో టీడీపీ నేతల జలదీక్ష



పాతపట్నం (చైతన్యరథం) : తెదేపా అదినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసన తెలుపుతూ స్థానిక కొత్తూరు మండల తెదేపా నాయకులతో కలసి పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ వంశధార నదిలో జలదీక్షలో పాల్గొన్నారు. వంశధార నదిలో గంగమ్మ తల్లికి నమస్కరిస్తూ జగన్మోహన్ రెడ్డికి మంచి మనసు కలగాలని అక్రమ కేసులు, అక్రమ దోపిడీ నుంచి అయన మనసు దూరం చేయాలనీ కోరారు.ఎటువంటి నేరము చేయనటువంటి చంద్రబాబు నాయుడుని అన్యాయంగా కక్ష పూరితంగా సిఐడి అధికారులను వాడుకొని జగన్మోహన్ రెడ్డి వేదిస్తున్నాడని తెలిపారు.ఆరోపణల్లో అరెస్ట్ చేసి ఎటువంటి అధరాలు చుపించంకుండా సైకో ఆనందాన్ని జగన్మోహన్ రెడ్డి పొందుతున్నారని తెలిపారు. మరో ఆరు నెలల్లో జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ కి ఆ తర్వాత కారాగారానికి మాత్రమే పరిమితం అవుతారని హెచ్చరించారు.

## ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా.. !

**- మొహమ్మద్ నసీర్**



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు సుదీర్ఘ కాలం పాటు రాజకీయాల్లో ఉన్న చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు జరిగిన దగ్గర నుండి రాజమండ్రి లోనే ఉంటు న్న నారా భువనేశ్వరిని నిత్యం వేలమంది కలుస్తూ బాబుకి మద్దతుగా సంఘీ భావం తెలియజేస్తున్నారు. బీసీలు పెద్ద ఎత్తున రాజమండ్రికి చేరుకొని భువనేశ్వరికి సంఘీ భావం తెలియజేద్దాం అనుకుంటే బాబుకి రోజు రోజుకు వస్తు న్న ప్రజాదరణ చూసి ఓర్చుకోలేని ఈ సైకో సీఎం ఈరోజు పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకొని నోటీసుల పేర్లతో కార్యకర్తలను నాయకులను ముందస్తు అరెస్టులు బయటకు రాకుండా నిర్బంధాలు గురి చేస్తున్నారని ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నాడని రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగ అమలు చేసి ప్రశ్నించే వారి గొంతులో నొక్కడానికి జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని రాష్ట్రంలో ఎవరు ఎక్కడికైనా వెళ్లే ఉంటుందని అణిచివేత ఎక్కువ అయితే తిరుగుబాటు అంతకు పదింతలు పెరుగు తుందని మీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో పడ్డాయని జగన్ రెడ్డికి వత్తాసుగా పనిచేస్తున్న అధికారులు కూడా జాగ్రత్తగా ఉండాలని రాబోయే రోజుల్లో చట్టపరంగా అందరు పై చర్యలు తీసుకుంటామని మీరు ఇటువంటి ఎన్ని నిర్బంధాలు ఆంక్షలు విధించిన మా నిరసనలు కొనసాగుతూనే ఉంటాయని చంద్రబాబు నాయుడు అక్రమ కేసు నుండి బయటకు వచ్చేవరకు ఎక్కడ వెనకడుగు వేయబమని తెలియజేశారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యం

**- 15వ డివిజన్లో బాబుతో నేను కార్యక్రమానికి విశేష స్పందన**

**- ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్**



విజయవాడ (చైతన్యరథం) : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ధీమా వ్యక్తం చేశారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 15వ డివిజన్ రామలింగేశ్వరనగర్ లోని గాంధీ కాలనీలో బాబుతో నేను కార్యక్రమం మంగళవారం ఉదయం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెదేపా, జనసేన శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్ళి చంద్రబాబునాయుడి అక్రమ అరెస్ట్ గురించి, వైఎస్సార్సీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాల గురించి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేఖతను ఆ పార్టీ నాయకులు గుర్తించి ఆ కోపంలో ఏమి చేయాలో అర్థం కాక చంద్రబాబునాయుడు అవినీతికి పాల్పడ్డారని కేసులు పెడుతున్నారన్నారు. చంద్రబాబుపై కక్షతో ఏమాత్రం ఆధారాలు లేని కేసుల్లో చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారని అన్నారు. స్కిల్ కేసులో చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేసి ఇప్పటికే 40 రోజులు అవుతున్నా ఈ రోజుకు చంద్రబాబునాయుడు అవినీతికి పాల్పడినట్లుగా ఒక్క ఆధారాన్ని కూడా సీఐడీ అధికారులు కోర్టుకు సమర్పించలేకపోయారని అన్నారు. స్కిల్ కేసులో ఎఫ్ఎస్ఐఆర్ చంద్రబాబునాయుడి పేరు లేకుండా అయన్ను అరెస్ట్ చేశారని చెప్పారు. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో చంద్రబాబునాయుడు ప్రకటించిన సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ వచ్చిందని, యువగళం పేరుతో లోకేష్ చేస్తున్న పాదయాత్రకు యువత నుంచి వచ్చే స్పందన చూసి వైఎస్సార్సీపీ నాయకులకు మైండ్ బ్లాంక్ అయ్యిందన్నారు. చంద్రబాబునాయుడికి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ఏమాత్రం సంబంధం లేని కేసులో హడావుడిగా చంద్రబాబునాయుడి పేరును చేర్చి అరెస్ట్ చేశారన్నారు. చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోరని అన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని చెప్పారు. వారు చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోడానికి ఏమీ లేక చంద్రబాబునాయుడు అవినీతికి పాల్పడ్డారంటూ అవాస్తవాలను వైఎస్సార్సీపీ నాయకులు ప్రచారం చేస్తున్నారన్నారు. వైఎస్.జగన్‌రెడ్డి అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాల వల్ల రాష్ట్రంలోని ప్రజలు పడుతున్న ఇబ్బందులను మర్చిపోరని, వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా టీడీపీకి మద్దతుగా ఉండి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకుంటారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడి వల్లనే సాధ్యమని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.

**దసరా ఉత్సవాల్లో పాల్గొన్న గద్దె**

గాంధీకాలనీలో ఏర్పాటు చేసిన దసరా ఉత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్, గాదె అమ్ములు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దసర ఉత్సవ కమిటీ వారికి ఎమ్మెల్యే గద్దె రామోహన్ రూ.5 వేలు విరాళం అందజే శారు. ఈ కార్యక్రమంలో చిన్నం ఈశ్వరరావు,చిన్న అమ్ములు, మద్దినేని వంశీ, తోటలక్ష్మీ ప్రసన్న, చిన్నం సరోజినీ, రాజమండ్రి అంజనాదేవి, నాగూరీ, కృష్ణ బాయమ్మ, శ్రీను, సింగంశెట్టి రమేష్ తదితరులు ఉన్నారు.

# రోడ్డేయమంటే కేసు పెడతారా?

**- కర్ర కాల్చి వాతలు పెట్టడం తథ్యం.**

**- 'బాబుతో నేను' కార్యక్రమంలో వర్ల కుమార్ రాజా ఆగ్రహం**



పామర్రు (చైతన్యరథం): ప్రజలు సమస్యలు తీర్చాల్సిన ప్రజాప్రతినిధే ప్రజలకు సమస్యగా మారిన పరిస్థితులు జగన్ రెడ్డి పాలనలో నెలకొన్నాయని పామర్రు టీడీపీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ పమిడిముక్కల మండలం మద్రివాడలో 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజల్ని పట్టి పీడిస్తుంటే.. ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ప్రజల్ని అక్రమ కేసుల పేరుతో వేధిస్తున్నాడన్నారు. 6వ వార్డులో రోడ్డు మరమ్మతులకు గుర్తైతే ఇంత వరకు కనీసం గుంతలు కూడా పూడ్చకపోవడం దుర్మార్గం. పైగా, రోడ్డు బాగు చేయాలని కోరినందుకు దళిత యువకుడు అరుణ్‌ని అరెస్టు చేసి, వేర్వేరు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పడం జగన్ రెడ్డి నియంతృత్వానికి నిదర్శనం అన్నారు.

ఫ్యాక్షనిస్టు జగన్ రెడ్డి ముఠాలో చేరాక ఎమ్మెల్యే కైలే అనిల్ కూడా అంతకు మించిన ఫ్యాక్షనిస్టులా వ్యవహరిస్తున్నాడన్నారు. అవినీతి సామ్రాట్‌గా ఎదిగిన అనిల్ ప్రజల్ని అవస్థలకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు ఎక్కువగా ఉన్నారనే కక్షతో రోడ్డు వేయకపోవడం పెత్తందారీతనం కాదా అని ప్రశ్నించారు. కులం చూడం మతం చూడం అని జగన్ రెడ్డి పదేపదే చెప్పడమే తప్ప ఆచరణలో పూర్తి వివక్ష కళ్లారా కనిపిస్తోంద న్నారు. వైసీపీ నాయకులు చెప్పేదానికి చేసేదానికి సంబంధమే ఉండదని ఈ ఘటన మరోసారి నిరూపించిందని కుమార్ రాజా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ రాజేంద్ర ప్రసాద్ , గ్రామ సర్పంచ్ వంపుగడవల ఫ్రాన్సిస్ (పండు), గ్రామ పార్టీ కార్యదర్శి గుండె రమేష్ , బూత్ ఇంచార్జ్ యార్లగడ్డ శరత్ కుమార్, బూత్ ఇంచార్జ్ పంపుగడవల శివ నాగ ప్రసాద్ (బుద్దా), కొలుసు శ్రీమంతరావ, మెరుగుమాల రాంప్రసాద్, మెరుగుమాల మణి కంఠ , జొన్నలగడ్డ శ్రీకాంత్, కొండేటి రామారావు , దారం చంటి, తూమాటి విజయకు మార్,గుండె శ్రీనివాసరావు, శ్రీనివాసరావు ,సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు, ఘం టా సురేష్ కుమార్ , కాంద్రు అంజయ్య, పామర్తి రాఘవులు, గ్రా మ తెలుగు మహిళలు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం..



**- జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ ఆధ్వర్యంలో జీసెస్ నగర్ లో ఇంటింటికి కరపత్రాల అందవేత**

అనంతపురం (చైతన్యరథం): చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి సరిపూటీ రమణ పేర్కొన్నారు. మంగళవారం జీసస్ నగర్ లో మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు చంద్రబాబు అక్రమ కస్టడీని నిరసిస్తూ ఇంటింటికి కరపత్రాల అందించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. వార్డులోని ప్రజలు అక్రమ అరెస్టులు ఖండించారు. అంతా పోరాడవలసిన ఆవశ్యకత గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి సరిపూటీ రమణ, నారాయణస్వామి యాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అక్రమ కేసులో బంధి చేసి నేటికీ 37 రోజులు అవుతోందని, ఏమాత్రం ఆధారాలు లేకపోయిన, కేవలం కక్ష పూరిత చర్యతో జగన్ మోహన్ రెడ్డి తాను పదహారు నెలలు జైలు జీవితం గడిపి, నువ్వు కూడా ఉండాలనే కక్షతో వ్యవస్థలను మ్యానేజ్ చేస్తూ జైలుకు పంపారన్నారు. ఆరోగ్యం బాగులేక డి హైడ్రేషన్ కు గురి అయి తీవ్ర అనారోగ్యం పాలు అయినా కూడ వైద్య సదుపాయలు కల్పించకపోవడం భాధాకరమని, చివరికి కోర్టులు కల్పించుకొని ఆయనకు వైద్య సదుపాయలు అందిస్తున్నాయని, జగన్ మోహన్ రెడ్డి రాబోయే కాలంలో రిటర్న్ గిఫ్ట్ కచ్చితంగా అందు కుంటావన్నారు. ఈ కార్యక్రమం లో రజక సాధికార సభ్యులు పరమేష్ ,రాష్ట్ర బెస్త సాధికార సభ్యులు షణ్ముఖ, డిష్ వేణు, సరిపూటి శ్రీకాంత్, వెంకటప్ప, బోయ రవి, డిష్ రామాంజి, లోకేష్, రాయల్ మధు, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయానికి, అభివృద్ధికి సంకెళ్లు వేసిన సైకో ప్రభుత్వం ఇది..!

**- నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నానీ)**



**గుంటూరు పశ్చిమ (చైతన్యరథం):** ప్రజల్లో జనాదరణ చూసి ఓర్వలేక చంద్రబాబుని అరెస్టు చేసి ఈ ప్రభుత్వం సంబరపడుతోందని.. కానీ ప్రస్తుతం ఈ సైకో ప్రభుత్వం సంకెళ్లు వేసింది చంద్రబాబుకు కాదని న్యాయానికి, అభివృద్ధికి అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర తెలిపారు.టీడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులను వివరిస్తూ కరపత్రాల పంపిణీ చేశారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) ఆధ్వర్యంలో మంగళవారం నాడు డివిజన్ అధ్యక్షులు గూడపాటిరమేష్ నేతృత్వంలో భాగ్యనగర్ (స్తంబాల గరువు మహాప్రస్థానం దాటిన తరువాత) తురకపాలెం రోడ్డులో జరిగింది. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని దేశంలోనే ఒక గుర్తింపు వచ్చేలా చేసిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో పగలనక, రాత్రనక కష్టపడిన ఒక అభివృద్ధి ప్రధాతను స్వార్థపూరితంగా కక్ష సాధింపులతో అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.




నర్సాపురం పార్లమెంట్ పరిధిలో బాబు కోసం నేను సైతం అంటూ భారీ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, ఉండి నియోజకవర్గ అబ్జర్వర్ నాగబాబు పాల్గొన్నారు. వెలమపేట రామాలయం నుంచి ఆకివీడు టీడీపీ పార్టీ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ చేయడం జరిగినది.

# నీచ రాజకీయాల సంస్కృతి వైసీపీ దే...

- కక్ష రాజకీయాలకు మారు పేరు జగన్ పార్టీ
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మీ
- డిప్యూటీ సీఎం నారాయణ స్వామి దిష్టిబొమ్మ దగ్ధం



కాకినాడ రూరల్ (చైతన్యరథం) : వ్యక్తులను,శవాలను అడ్డంపెట్టుకొని రాజకీయం చేసే నీచ సంస్కృతి తెలుగుదేశం పార్టీలో లేదని అది వైసీపీ పార్టీకి మాత్రమే చెల్లిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి అన్నారు. కాకినాడ రూరల్ నియోజక వర్గం, రూరల్ మండలం తూరంగి గ్రామంలో బుల్లబ్బాయి రెడ్డి నగర్‌లో రచ్చబండ, బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు.. తొలుత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిపై ఉప ముఖ్యమంత్రి కలత్తుర్ నారాయణ స్వామి చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఆగ్రహం వ్యక్తం చేస్తూ టిడిపి శ్రేణులు డిప్యూటీ సీఎం నారాయణ స్వామి దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ, తన్నుతూ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. డౌన్ డౌన్ ఏపీ గవర్నమెంట్, డౌన్ డౌన్ సీఎం జగన్, డౌన్ డౌన్ నారాయణ స్వామి , జగనాసుర పాలన పోవాలి - చంద్రన్న రాజ్యం రావాలి అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా "పిల్లి" దంపతులు మాట్లాడుతూ... తండ్రి శవాన్ని అడ్డం పెట్టుకొని సంతకాల సేకరణ చేసి ముఖ్యమంత్రి కావాలనుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అటువంటి నీచ సంస్కృతి వైసీపీ పార్టీ నేతలకు మాత్రమే ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జైలులోనే చంద్రబాబును అంతం చేసే కుట్ర జగన్ ప్రభుత్వం చేస్తుందని దానిని సొంత కుటుంబ సభ్యులపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. స్త్రీలను గౌరవించే సంస్కృతి జగన్‌కి గాని ఎమ్మెల్యేలకు గానీ, మంత్రులకు గానీ లేదని, అసెంబ్లీ సాక్షిగా భువనేశ్వరి పై అనుచిత వ్యాఖ్యలు చేశారని మరల ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామీ చంద్రబాబును అంతం చేసే ఉద్దేశం భువనేశ్వరికు మాత్రమే ఉందనీ వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరమని అన్నారు. చేయని తప్పుకు శిక్ష అనుభవిస్తున్న చంద్రబాబును చూసి తల్లీ కొడుకులిద్దరూ తల్లడిల్లిపోతుంటే జాలి చూపించాల్సింది పోయి కర్కశంగా వ్యవహరిస్తూ అనకూడని మాటలు మాట్లాడుతూ నియంత పాలన సాగిస్తున్నా రన్నారు. పదవులు చంద్రబాబు కుటుంబానికి కొత్త కాదని, కేవలం రాష్ట్ర బాగు కోసం నారా లోకేష్ యువగళం యాత్ర చేపట్టారని దానికి ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందని మరల ప్రారంభించనున్న నేపథ్యంలో వైసిపి నేతలకు చెమటలు పడుతున్నాయని, సుప్రీంకోర్టులో స్క్వాష్ తో చంద్రబాబు బయటకు వస్తే తమ పరిస్థితి ఏమిటన్న అయోమయంలో మతిభ్ర మించి మాట్లాడు తున్నారని అన్నారు. డిప్యూటీ సీఎం నారాయణ స్వామి భువనేశ్వరి పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ "బాబుతో నేను' కర పత్రాలు పంపిణీ చేస్తూ చంద్రబాబు పై జగన్ ప్రభుత్వం చేపడుతున్న కక్ష సాధింపు చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆధారాలు ఏమీ లేకుండా చంద్రబాబుపై బురద జల్లారు

- 39 రోజులు చంద్రబాబునాయుడుని జైల్లో కూర్చోబెట్టారు
- అన్నింటికీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మూల్యం చెల్లించుకునే రోజు దగ్గరలోనే ఉంది
- దేవినేని ఉమామహేశ్వరరావు

విజయవాడ (చైతన్యరథం) : చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై కొండపల్లి మున్సిపాలిటీ లో నిరసనలు కొనసాగుతు న్నాయి. ఆయన ఆరోగ్యంగా ఉండాలంటూ తెలుగుదేశం శ్రేణులు పూజలు నిర్వహించారు. 33వ రోజు దీక్షలను కొనసాగించారు దీక్షా శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు సందర్శించి దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటింటికీ బాబుతో నేను కరపత్రాలను పంపిణీ చేసి మద్దతు కూడగట్టారు. ప్రభుత్వ కక్ష పూరిత చర్యలను ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు. కొండపల్లి మున్సిపాలిటీలో కెపి ఆసీల్ వసూళ్లు మా దృష్టికి వచ్చిందని చిరు వ్యాపారస్తులను దీక్షా శిబిరం వద్ద ఉండకుండా వెళ్లగొట్టేశారు. కొండపల్లి మున్సిపాలిటీ చేసే ముందు ఆశీర్వచనాలు చేస్తామని చెప్పలేదని మున్సిపాలిటీ అయిన తర్వాత ఎమ్మెల్యే అనుచరులు పందికొక్కుల చిరు వ్యాపారస్తుల వద్ద పది ఇరవై రూపాయలు దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రాణానికి ప్రమాదం ఏర్పడితే జగన్ లక్ష రెట్లు మూల్యం చెల్లించుకోవల్సివస్తుందని హెచ్చరించారు.



# జగన్ మరొకసారి అధికారంలోకి వస్తే ఆస్తులు అమ్ముకోవాల్సిందే..!

- మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు



నూజివీడు (చైతన్యరథం): మీ బిడ్డ వస్తున్నాడని చెప్పండి, అన్ని తగ్గించేస్తానంటూ గద్దెనెక్కిన జగన్.. గత నాలుగేళ్లలో పెంచిన పన్నులను చూసి రాష్ట్ర ప్రజలకు కళ్ళు తిరుగుతున్నాయని మరోసారి జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే అస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ప్రజలు ఎదుర్కోవాల్సి వస్తాయని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం నుండి చంద్రబాబు గారి అక్రమ అరెస్టు నిరసిస్తూ ఆగిరిపల్లి మండలం టిడిపి శ్రేణుల అధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర కార్యక్రమంలో ముద్దరబోయిన వెంకటేశ్వరరావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ బిడ్డను అంటూ గద్దెనెక్కిన జగన్ రెడ్డి నాలుగు సంవత్సరాలలో 8సార్లు విద్యుత్ చార్జీలను పెంచారు, నాలుగు సార్లు ఆర్టీసీ చార్జీలను పెంచాడు ప్రతి సంవత్సరం 15% ఆస్తిపన్ను పెంచుతున్నాడు, ఎక్కడా లేనివిధంగా చెత్త పై పన్ను మరుగుదొడ్లపై కూడా పన్ను వేస్తున్నాడు. వారంలో చేస్తానన్న సిపిఎస్ రద్దు చేయలేకపోయాడు మద్య నిషేధం ఊసే లేదు మరో పాతిక సంవత్సరాలు మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేకపోయాడు. ఇంత నమ్మించి ద్రోహం చేసిన బిడ్డ మరెవరికీ ఉండరేమో అన్నారు. దీనిపై ప్రశ్నిస్తున్న అందుకే అక్రమ కేసులు బనాయించి చివరికి మానసికంగా చంద్రబాబుని దెబ్బతీయాలని ఉద్దేశంతోరాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చివరికి వైద్య పరమైన సేవలను సైతం అందనీయకుండా నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత నివురుగప్పిన నిప్పులా ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ బటన్ ముఖ్యమంత్రి కి బూత్ లో బటన్ నొక్కి ఓటర్లు బుద్ధి చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా తెలుగు రైతు మాజీ అధ్యక్షులు చిట్నేని శివ రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు మల్లవల్లి కోటేశ్వరరావు ,జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కొండ మంగయ్య , క్లస్టర్ ఇంచార్జి జన్యువుల రాజశేఖర్ పాల్గొన్నారు.

# చంద్రబాబుకు సంఘీభావంగా భారీ శాంతియుత ర్యాలీ



కర్నూలు (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల అధ్యక్షులు బి.టి.నాయుడు మరియు మల్లెల రాజశేఖర్ అధ్వర్యంలో కర్నూలు నగరం నందు సంఘీభావ శాంతియుత ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు కర్నూలు, నంద్యాల జిల్లాల పార్టీ ఇంచార్జి వైకుంఠం ప్రభాకర్ చౌదరి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నియోజకవర్గం పార్టీ ఇంచార్జీలు భూమా అఖిల ప్రియ (ఆళగడ్డ), బుడ్డా రాజశేఖర రెడ్డి (శ్రీశైలం), గౌరు వెంకట రెడ్డి (నందికోట్కూరు కోఆర్డినేటర్), టి.జి.భరత్ (కర్నూలు), గౌరు చరితా రెడ్డి (పాణ్యం), భూమా బ్రహ్మానంద రెడ్డి (నంద్యాల), బి.సి.జనార్ధన్ రెడ్డి (బనగానపల్లె), మన్నె సుబ్బా రెడ్డి (డోన్), కె.ఇ.శ్యాం బాబు (పత్తికొండ), ఆకేపోగు ప్రభాకర్ (కోడుమూరు), బి.వి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు), పి.తిక్కా రెడ్డి (మంత్రాలయం), కె.మీనాక్షి నాయుడు (అదోని), రాష్ట్ర పార్టీ నాయకులు వై.నాగేశ్వర రావు యాదవ్, నంద్యాల నాగేంద్ర, పోతురాజు రవికుమార్, సోమిశెట్టి నవీన్, కె.బశీర్ అహ్మద్, కురువ పరమేశ్, రాజు యాదవ్, మహేశ్ గౌడ్, రమాకాంత్ రెడ్డి, సంజీవ లక్ష్మి, ఎ.వై.ఎన్.బాబు రాజ్, పార్లమెంట్ పార్టీ అనుబంధ కమిటీ అధ్యక్షులు యస్.అబ్బాస్, జెంస్, సత్రం రామక్రిష్ణుడు, గట్టు తిలక్, ముంతాజ్, పార్వతమ్మ, రామాంజనేయులు, పార్టీ పరిశీలకులు దేవెళ్ళ మురళి, కమటం కాటమయ్య, ఆదినారాయణ, సీపీఐల నాయకులు మొదలగు వారితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టును మహిళలకు వివరించిన అనిత



కొడవటిపూడి (చైతన్యరథం): కొడవటిపూడిలో 'బాబుతో నేను' అనే కార్యక్రమానికి ఎంపీటీసీ ఎలమంచిలి ప్రకాష్ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రామంలో గల మహిళలని కలుసుకొని చంద్రబాబు నాయుడు , అక్రమ అరెస్టు గురించి వివరించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు చేసే కార్యక్రమాల గురించి వివరిస్తున్నారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు జానకి శ్రీను,సీనియర్ నాయకులు జనార్ధన్, భాస్కర రావు ,ఎండపల్లి చంట, సర్పంచులు బొడ్డేటిరమణగారు, లింగం నాయుడు, ఎంపీటీసీ బాబు , సుంకర బాబ్జి, గ్రామ పార్టీ అధ్యక్షులు గోవిందు మాజీ ఎంపిటిసి ఘంటారమణ ఎలమంచిలి ప్రసాద్, అనకాపల్లి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు లక్ష్మణరావు, నక్కపల్లి మహిళా అధ్యక్షురాలు శాంతి, కోటవుట్ల నాయకులు జానకి, హరి, లోవరాజు, శివ, నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# 2040 నాటికి చంద్రునిపైకి భారతీయుడు

**- ప్రధాని మోడీ వెల్లడి**



**న్యూఢిల్లీ:** గగన్‌యాన్ మిషన్ మొదటి ప్రదర్శన విమానానికి సంబంధించిన సన్నాహాలను మంగళవారం సమీక్షించిన ప్రధాని మోదీ, 2040 నాటికి చంద్రునిపైకి మనిషిని పంపాలని, 2035 నాటికి అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భారత్ లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. వీనస్ ఆర్బిటర్ మిషన్ మరియు మార్స్ ల్యాండర్‌పై పనిచేయాలని శాస్త్రవేత్తలను కూడా ఆయన కోరారు. భారతదేశం యొక్క గగన్‌యాన్ మిషన్ పురోగతిని అంచనా వేయడానికి మరియు భారతదేశ అంతరిక్ష పరిశోధన ప్రయత్నాల భవిష్యత్తును వివరించడానికి మంగళవారం ఒక ఉన్నత స్థాయి సమావేశానికి ప్రధాన మంత్రి అధ్యక్షత వహించారు.

కేంద్ర సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) సైన్స్ అండ్ టెక్నాలజీ డాక్టర్ జితేంద్ర సింగ్, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్ ఎస్ సోమనాథ్ మరియు ఇతర సంబంధిత అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. అంతరిక్ష శాఖ గగన్‌యాన్ మిషన్‌కు సంబంధించిన సమగ్ర అవలోకనాన్ని ఈ సమీక్ష అందించింది. ఇందులో మానవ-రేటెడ్ ప్రయోగ వాహనాలు మరియు సిస్టమ్ అర్హత వంటి వివిధ సాంకేతికతలు ఉన్నాయి. హ్యూమన్ రేటెడ్ లాంచ్ వెహికల్ యొక్క 3 అన్‌క్రూడ్ మిషన్‌లతో సహా దాదాపు 20 ప్రధాన పరీక్షలు ప్లాన్ చేశారు. క్రూ ఎస్కేప్ సిస్టమ్ టెస్ట్ వెహికల్ యొక్క మొదటి ప్రదర్శన అక్టోబర్ 21న షెడ్యూల్ చేయబడింది. ఈ సమావేశం మిషన్ యొక్క సంసిద్ధతను అంచనా వేసింది. 2025లో దాని ప్రయోగాన్ని ధృవీకరించింది.

## వాట్సాప్ ఛానల్ ప్రారంభించిన యుజిసి

**న్యూఢిల్లీ:** ఉన్నత విద్యకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు విద్యార్థులకు, విద్యా సంస్థలకు అందజేసేందుకు వాట్సాప్ ఛానల్‌ను ప్రారంభించినట్లు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజిసి) తెలిపింది. అందరికీ అధికారిక సమాచారాన్ని వేగంగా అందించడం కోసం ఈ ఛానల్‌ను ప్రారంభించినట్లు యుజిసి చైర్మన్ ఎం.జగదీష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. దీని వల్ల అటు విద్యార్థులకు, ఇటు విద్యా సంస్థలకు రియల్‌టైమ్‌లో సమాచారం అందించేందుకే ఈ ఛానల్‌ను ప్రారంభించినట్లు చెప్పారు.




## మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మనిఫెస్టో విడుదల



**భోపాల్:** మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ మంగళవారంనాడు విడుదల చేసింది. సమాజంలోని అన్ని వర్గాల కు ప్రయోజనాలు చేకూర్చే పలు హామీలను ఇందులో గుప్పించింది. 59 హామీలతో కూడిన 106 పేజీల డాక్యుమెంట్‌ను రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కమల్‌నాథ్ విడుదల చేశారు. రైతులకు క్వింటాల్ గోధుమలకు రూ.2600 ఇస్తామని, ధాన్యం క్వింటాల్ మద్దతుధర రూ.2,500 నుంచి రూ.3,000కు పెంచుతామని హామీ ఇచ్చింది.

**కీలక హామీలు:** 1. రాష్ట్ర ప్రజలందరికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా. యాక్సిడెంట్ కవరేజ్ రూ.10 లక్షలు. 2. ఓబీసీలకు ప్రభుత్వ ఉద్యోగాలలోనూ, విద్యా సంస్థల్లోనూ 27 శాతం రిజర్వేషన్. 3. రాష్ట్రంలో క్రికెట్, క్రీడల ప్రమోషన్ కోసం ఐపీఎల్ టీమ్ ఏర్పాటు. 4.రూ.2 లక్షల వరకూ రైతు రుణాల మాఫీ. మహిళలకు ప్రతినెలా రూ.1,500 ఆర్థిక సాయం. 5.రూ.500కే ఎల్‌పీజీ సిలెండర్. ఉచిత పాఠశాల విద్య, వృద్ధాప్య పెన్షన్ స్కీమ్, నిరుద్యోగులకు రెండేళ్ల పాటు నెలకు రూ.1,500 నుంచి రూ.3,000 వరకూ నిరుద్యోగ భృతి. కాగా, 230 స్థానాలున్న మధ్యప్రదేశ్ అసెంబ్లీకి నవంబర్ 17న ఒకే విడతలో ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడతాయి.

## పాలస్తీనాకు మద్దతుగా పోస్ట్

**- యూపీలో కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు**

**లక్నో:** పాలస్తీనాకు మద్దతుగా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు పడింది. పాలస్తీనాకు విరాళాలు కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన సుహైల్ అన్సారీ అనే కానిస్టేబుల్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వైరల్‌గా మారిందని స్థానిక అధికారి తెలిపారు. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు ఆదేశించిన ఎస్పీ ...అతన్ని విధులంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## మనీష్ సిసోడియా
## బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్



**ఢిల్లీ :** ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కామ్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మాజీ ఉప ముఖ్య మంత్రి మనీష్ సిసోడియా దాఖలు చేసిన బెయిలు అభ్యర్థనపై తీర్పును సుప్రీం కోర్టు మంగళవారంనాడు రిజర్వ్ చేసింది. సిసోడియా దాఖలు చేసిన రెండు వేర్వేరు బెయిలు పిటిషన్లపై ఆయన తరఫు న్యాయవాది అభిషేక్ సింగ్, సీబీఐ-ఈడీ తరఫున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు వాదనలు విన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. ఎక్సైజ్ పాలసీ కుంభకోణం కేసుల్లో సిసోడియా ఈ ఏడాది ప్రథమార్థంలో అరెస్టయ్యారు. సీబీఐ, ఈడీ ఈ కేసుల్లో విచారణ జరుపుతోంది.

# బాణాసంచా తయారీ ఫ్యాక్టరీల్లో పేలుళ్లు...

**- 9మంది మృతి**



**చెన్నై:** తమిళనాడు విరుదునగర్ జిల్లాలోని రెండు వేర్వేరు బాణసంచా తయారీ ఫ్యాక్టరీల్లో మంగళవారంనాడు పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ దుర్ఘటనల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. కమ్మపట్టి గ్రామంలో ఒక పేలుడు, శివకాశీలో మరో పేలుడు జరిగినట్టు స్థానిక అధికారులు తెలిపారు. ఒకే జిల్లాలో ఒకేరోజు రెండు పేలుళ్లు చోటుచేసుకోవడం ప్రజలను కలవరపరిచింది. కమ్మపట్టి గ్రామంలోని బాణసంచా ఫ్యాక్టరీలో జరిగిన పేలుడులో ఐదుగురు మృతిచెందినట్టు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. కాగా, ఇదే జిల్లాలోని శివకాశీ సమీపంలో తొలి పేలుడు జరిగిందని, వెంటనే తమ సిబ్బంది మంటలను అదుపుచేసినట్టు అధికారులు చెప్పారు. ఈ ఘటన జరిగిన కొద్ది సేపటికే కమ్మపట్టిలోని బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు జరిగింది. ఈ రెండు పేలుళ్ల ఘటనల వెనుక కారణాలపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. కాగా, గత వారంలోనూ తమిళనాడులోని అరియలూర్ జిల్లాలోని బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు సంభవించి తొమ్మిది మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఎలాంటి శిక్షణ లేని కొందరు వర్కర్లు ఫ్యాక్టరీలో రసాయనాలను (కెమికల్స్)ను కలుపుతుండగా పేలుడు జరిగింది.

ఆ సమయంలో 23 ఫ్యాక్టరీలో 23 మంది వర్కర్లు ఉన్నారు. ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.3 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రకటించారు. ఈ ఘటనకు 24 గంటలకు ముందే కర్ణాటక-తమిళనాడు సరిహద్దు సమీపంలోని అత్తిబెలె (రూరల్ బెంగళూరు)లో బాణసంచా దుకాణంతో కూడిన గోదాములో భారీ పేలుడు జరిగి 13 మంది మృతి చెందగా, నలుగురు గాయపడ్డారు.

# ఆప్ ఎమ్మెల్యే రాఘవ్ చద్దాకు కోర్టు నుంచి ఊరట



**- ఇప్పటికిప్పుడు ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేయాల్సిన అవసరం లేదు**

**న్యూఢిల్లీ:** రాఘవ్ చద్దాకు పెద్ద ఊరటనిస్తూ, ప్రభుత్వ బంగ్లాను ఆప్ ఎంపీ ఖాళీ చేయాల్సిన అవసరం లేదని ఢిల్లీ హైకోర్టు మంగళవారం తీర్పునిచ్చింది. ఏప్రిల్ ఆర్డర్‌ను రద్దు చేస్తూ అక్టోబర్ 5న ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను చద్దా సవాలు చేశారు. ప్రభుత్వ బంగ్లా కేటాయింపు రద్దు చేసిన తర్వాత కూడా రాజ్యసభ ఎంపీగా ఉన్న మొత్తం పదవీ కాలంలో చద్దా ఆ ప్రభుత్వ బంగ్లాను ఉపయోగించుకునే సంపూర్ణ హక్కును పొందలేరని కోర్టు తన తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎంపీకి నోటీసులు అందజేశామని, తొలగింపు ప్రక్రియ కొనసాగుతోందని చాద్దా తరపు న్యాయవాది హైకోర్టులో నివేదించారు.

ట్రయల్ కోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా ఆయన వేసిన పిటిషన్‌ను రాజ్యసభ సెక్రటేరియట్ వ్యతిరేకించింది. ప్రభుత్వ బంగ్లా కేటాయింపు రద్దు చేసిన తర్వాత కూడా రాజ్యసభ సభ్యుడిగా ఉన్న మొత్తం పదవీకాలంలో అ ప్రభుత్వ బంగ్లాను ఆక్రమించే హక్కు తనకు ఉందని ఆప్‌కి చెందిన రాఘవ్ చద్దా వాదించలేరని ఢిల్లీ కోర్టు పేర్కొంది.

అక్టోబరు 5న జారీ చేసిన ఉత్తర్వులో, సభ్యుని మొత్తం పదవీకాలంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక పార్లమెంటు సభ్యునికి చేసిన వసతిని ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయరాదనే వాదనను తిరస్కరించాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తి పేర్కొన్నారు.

# నేడు ఇజ్రాయెల్‌లో పర్యటించనున్న బైడెన్

అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ బుధవారం ఇజ్రాయెల్ దేశంలో పర్యటించనున్నారు. హమాస్ దాడి తర్వాత దెబ్బతిన్న ఇజ్రాయెల్ దేశాన్ని జో బిడెన్ సందర్శించనుండటం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. రేపు ఇజ్రాయెల్‌లో పర్యటించనున్న జో బిడెన్, ప్రధాని నెతన్యాహుతో చర్చలు జరుపనున్నారు. హమాస్ దాడుల తర్వాత అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ బుధవారం ఇజ్రాయెల్‌కు సంఘీభావం తెలుపుతారని విదేశాంగ కార్యదర్శి అంటోనీ బ్లింకెన్ ప్రకటించారు.గాజాకు సహాయం చేయడం కోసం ఇజ్రాయెల్, వాషింగ్టన్‌లు ఒక ప్రణాళికను రూపొందించడానికి అంగీకరించినట్లు అంటోని చెప్పారు. అక్టోబరు 7న హమాస్ జరిపిన దాడుల తర్వాత అమెరికా అగ్ర దౌత్యవేత్త ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుతో 8 గంటలపాటు సమావేశమైన తర్వాత బ్లింకెన్ మాట్లాడారు. గాజాలోని పౌరులకు మానవతా సహాయం అందించే విధంగా తన కార్యకలాపాలను నిర్వహించాలని ఆశిస్తున్నట్లు బ్లింకెన్ చెప్పారు.

గాజా పౌరులకు హాని జరగకుండా ఉండేందుకు వీలుగా ఇరుపక్షాలు చర్చిస్తున్నట్లు ఆయన తెలిపారు. జో బిడెన్ క్లిష్ట సమయంలో ఇజ్రాయెల్‌కు వస్తున్నట్లు బ్లింకెన్ ప్రకటించారు. ఇజ్రాయెల్ గాజాపై గ్రౌండ్ అటాక్ చేయడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. టెల్ అవీవ్‌లో ఉన్న బ్లింకెన్, గాజాకు సహాయంపై యునైటెడ్ స్టేట్స్, ఇజ్రాయెల్ ఒప్పందం కుదుర్చుకున్నాయని కూడా ప్రకటించారు.


ఇజ్రాయేల్‌కు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరించారు

ఇజ్రాయెల్ బలగాలు గాజాలోకి ప్రవేశించాక అక్కడే సుదీర్ఘకాలం పాటు ఉంటే.. అది పెద్ద పొరపాటుగా మారే అవకాశం ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. యుద్ధాల్లో పాటించాల్సిన నిబంధనలను ఇజ్రాయెల్ అమలు చేస్తుందని తాము నమ్ముతున్నట్లు చెప్పారు. గాజాలోని అమాయక పౌరులకు నీరు, ఆహారం, ఔషధాలు అందేలా చూడాలని ఇజ్రాయెల్‌కు సూచించారు. గాజాలో ఇజ్రాయెల్ గ్రౌండ్ ఆపరేషన్ మొదలవుతుందనే ఆందోళనల నేపథ్యంలో.. ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ సోమవారం రష్యా ప్రెసిడెంట్ పుతిన్, టర్కీ ప్రెసిడెంట్ ఎర్దోగన్ లతో ఫోన్లో సంభాషించారు. మరోవైపు ఉత్తర ఇజ్రాయెల్ సరిహద్దులోని 5 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని ఫైరింగ్ చేశామని ఇరాన్ సపోర్ట్ కలిగిన లెబనాన్ మిలిటెంట్ గ్రూప్ హిజ్బుల్లా ప్రకటించింది. గాజా ప్రాంతంపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో మరణించిన పాలస్తీనియన్ల సంఖ్య 3900 దాటగా, గాయపడిన వారి సంఖ్య 11 వేలు దాటింది. అక్టోబరు 7న ఇజ్రాయెల్ సరిహద్దు ప్రాంతాల్లోకి హమాస్ మిలిటెంట్లు చొరబడి జరిపిన దాడి ఘటనలపై ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (షిన్ బెట్) చీఫ్ రోనెన్ బార్ స్పందించారు. తన వైఫల్యం వల్లే ఆ రోజున నిఘా సమాచారం అందలేదని అంగీకరించారు. ఇక బ్రిటన్లో యూదు వ్యతిరేకతకు చోటు లేదని ప్రధానమంత్రి రిషి సునక్ స్పష్టం చేశారు. యూదులను వ్యతిరేకించే కార్యకలాపాలను అరికట్టేందుకు తాము చేయగలిగేదంతా చేస్తామన్నారు. ఇటీవల బ్రిటన్ రాజధాని లండన్ లో జరిగిన పాలస్తీనా అనుకూల ర్యాలీలలో పలువురు నిరసనకారులు యూదు వ్యతిరేక నినాదాలు చేయడాన్ని రిషి తప్పుపట్టారు. తప్పుడు నినాదాలు చేసిన వారిని అరెస్టు చేశామని తెలిపారు.

## బ్రస్సెల్స్‌లో కాల్పులు.. ఇద్దరు స్వీడన్లు మృతి

### ఇది 'ఉగ్రదాడి' అన్న బెల్జియం ప్రధాని



బెల్జియంలోని బ్రస్సెల్స్‌లో సోమవారం అర్ధరాత్రి జరిగిన కాల్పుల్లో స్వీడన్‌కు చెందిన ఇద్దరు పౌరులు మృతిచెందారు. సోమవారం ఇరు దేశాల మధ్య మ్యాచ్ జరగాల్సి సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీని గురించి సమాచారం అందుకున్న బెల్జియం పోలీసు ప్రతినిధి మాట్లాడుతూ, రాజధాని బ్రస్సెల్స్ సమీపంలో జరిగిన కాల్పుల ఘటనలో ఇద్దరు వ్యక్తులు మరణించారని, అయితే మరిన్ని వివరాలను ఇవ్వడానికి నిరాకరించారు. పరిసర ప్రాంతాన్ని సీజ్ చేశారు. బెల్జియం ప్రధాని ఈ ఘటనకు ఉగ్రవాద చర్యగా చెప్పారు. ఫ్లోరోసెంట్ ఆరెంజ్ జాకెట్ ధరించిన ముష్కరుడు స్కూటర్పై పారిపోయాడు, బెల్జియం తదనంతరం బ్రస్సెల్స్ ప్రాంతంలో నాలుగు - అత్యధిక - జాతీయ స్థాయిలో మూడవ స్థాయికి తన భయాందోళనలను పెంచింది. స్వీడిష్ పౌరులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపినట్లు బెల్జియం ప్రధాని అలెగ్జాండర్ డి క్రూ తెలిపారు. బెల్జియం మీడియా నివేదికల ప్రకారం, నిందితుడు ఇంకా పట్టుబడలేదు. అంతే కాకుండా ఈ ఘటన వెనుక కారణాలు ఇంకా తెలియరాలేదు.

ఈ ఘటన సంభందించి ఒక పత్రిక వెబ్‌సైట్లో వీడియో పోస్ట్ చేసింది, దీనిలో నారింజ రంగు జాకెట్ ధరించిన వ్యక్తి భవనంలోకి వెళ్లే ముందు వీధిలో స్కూటర్‌పై రైఫిల్ కాల్చడం కనిపిస్తుంది. ఆ తరువాత, అతను వెళ్లిపోతాడు. కాల్పులకు ముందు హమాలావర్ "అల్లాహు అక్బర్" అని అరిచాడని అక్కడ ఉన్న ఒక సాక్షి చెప్పినట్లు అక్బర్ పేర్కొన్నాడు.

బీఆర్ఐ సదస్సు..

## చైనా చేరుకున్న రష్యా అధినేత పుతిన్

చైనా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ పథకం ప్రారంభించి నేటికి పదేండ్లు పూర్తవుతున్నది. దీనిని పురస్కరించుకుని బీజింగ్‌లో భారీస్థాయిలో అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సును డ్రాగన్ నిర్వహిస్తున్నది. ఈ నేపథ్యంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చైనాలో పర్యటిస్తున్నారు.



మంగళవారం ఉదయం ప్రత్యేక విమానంలో చేరుకున్న ఆయనకు చైనా మంత్రులు, ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు. బీజింగ్ తన ప్రపంచ ప్రభావాన్ని విస్తరించడానికి ఉపయోగిస్తున్న బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ అనే ప్రతిష్టాత్మక మైలురాయి ప్రాజెక్ట్ ఫోరమ్ కోసం చైనా ఈ వారం 130 దేశాల ప్రతినిధులను స్వాగతించింది.

పుతిన్ బుధవారం చర్చల కోసం జిన్‌పింగ్‌ను కలవబోతున్నారు. ఈ చర్చలలో అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారని అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇరు దేశాల అధినేతలు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు.

ఈ సమావేశానికి భారత్ దూరంగా ఉండాలని నిర్ణయించింది. 2017, 2019లో కూడా బీఆర్ఐ సదస్సుకు ఇండియా దూరంగా ఉన్నది. ఈ ప్రాజెక్టులో భాగంగా 6 వేల కోట్ల డాలర్ల వ్యయంతో చేపట్టిన చైనా- పాక్ ఎకనమిక్ కారిడార్ (సీపెక్) ప్రాజెక్టు పాక్ ఆక్రమిత కశ్మీర్ మీదుగా సాగడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తుండటమే దీనికి కారణం.

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం..

## 11వ రోజు దక్షిణ గాజాలో తీవ్రమైన బాంబు దాడులు

పాలస్తీనియన్లు మంగళవారం తెల్లవారు జామున దక్షిణ గాజాలోని రెండు పట్టణాల సమీపంలో తీవ్రమైన బాంబు దాడులను వివరించారు, ఇక్కడ ఇజ్రాయెల్ పౌరులను ఆశ్రయం పొందాలని ఆదేశించింది. గాజా నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్న వేలాది మంది ప్రజలు రాఫాలో గుమిగూడారు, ఇది ఈజిప్ట్‌కు సరిహద్దు దాటుతుంది. విదేశీ పాస్‌పోర్ట్‌లు ఉన్న శరణార్థులకు సహాయం చేయడానికి మరియు బయటకు వెళ్లడానికి మధ్యవర్తులు ఒప్పందం కోసం ఒత్తిడి చేస్తున్నారు. ఇజ్రాయెల్‌పై హమాస్



దాడి తరువాత ఇజ్రాయెల్ ముట్టడి కారణంగా గాజాలో జీవితం పూర్తిగా కుప్పకూలిందని సహాయక సిబ్బంది హెచ్చరించారు. అక్టోబరు 7న ప్రారంభమైన యుద్ధం రెండు వైపులా జరిగిన ఐదు గాజా యుద్ధాల్లో అత్యంత ఘోరమైనదిగా మారింది. 2,778 మంది పాలస్తీనియన్లు మరణించారని, 9,700 మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇజ్రాయెల్ ప్రకారం, 1,400 మందికి పైగా ఇజ్రాయెల్‌లు చంపబడ్డారు మరియు పిల్లలతో సహా కనీసం 199 మందిని హమాస్ బంధించి గాజాలోకి తీసుకువెళ్లారు.

## గాజా శరణార్థులపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు



అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను మళ్లీ అధికారంలోకి వస్తే గాజా శరణార్థులపై నిషేధం విధిస్తానని ప్రకటించారు.

మొదటిసారి తాను తీసుకువచ్చిన ముస్లింల నిషేధాన్ని మరింతగా విస్తరిస్తానని ట్రంప్ వెల్లడించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా అయోవాలో ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత.. అమెరికా వచ్చే వారి ఆలోచనలు, సిద్ధాంతాలను ఇమ్మిగ్రేషన్‌లో పరీక్షిస్తామని.. హమాస్, ముస్లిం ఉగ్రవాదుల సానుభూతిపరులను దేశంలోకి రాకుండా నిషేధం విధిస్తామని తేల్చి చెప్పారు. యూఎస్‌లో ప్రమాదకరమైన ద్వేషం, మూరు?లను అనుమతించబోమని.. ఇస్లామిక్, హమాస్ ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చిన వారు పాలించేందుకు అనర్హులవుతారని స్పష్టం చేశారు. అమెరికా ప్రజాస్వామ్య దేశంగా మారేందుకు.. తాను జైలుకు వెళ్లేందుకు సిద్ధమేనని డొనాల్డ్ ట్రంప్ అన్నారు.

## దక్షిణ ఇరాన్‌లో గంట వ్యవధిలో రెండు భూకంపాలు



ఇరాన్ : దక్షిణ ఇరాన్‌లో మంగళవారం బలమైన జంట భూకంపాలు సంభవించాయి. అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకారం-జీవశాస్త్రం, భౌగోళికం, భూగర్భ శాస్త్రం, హైడ్రాలజీ విభాగాల్లో విస్తరించి ఉన్న యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వ ఏజెన్సీ - 5 తీవ్రతతో సంభవించిన భూకంపం గణనీయమైన నష్టాన్ని కలిగిస్తుంది. ఇరాన్‌లో గంట వ్యవధిలో రెండు భూకంపాలు సంభవించిన తర్వాత మంగళవారం ఉదయం ప్రకంపనలు వచ్చినట్లు దుబాయ్ వాసులు పేర్కొన్నారు. దక్షిణ ఇరాన్‌లో ఉదయం 8.35 గంటలకు 5.5 తీవ్రతతో భూకంపం సంభవించిందని, 9.10 గంటలకు మరింత శక్తివంతమైన 6.0 భూకంపం సంభవించిందని యుఎఇ జాతీయ వాతావరణ కేంద్రం తెలిపింది.


iTDP
న్యాయానికి
సంకెళ్ళు